అక్టోబర్ - 2019

# పరిశుద్ధత

ఆధ్యాత్మిక మాస పత్రిక

ప్రధాన సంపాదకులు :

**రెవ.డా॥ కె. జోసఫ్**

సర్క్యులేషన్ :

**సామ్రాట్ కొడవటికంటి**

**చందా వివరాలు :**

సంవత్సర చందా రూ. 250/-

పోషక చందా రూ. 1500/-

జీవితచందా రూ. 5000/-

**చిరునామా :**

ఎడిటర్, పరిశుద్ధత

పోస్ట్‌బాక్స్ నెం. 28, క్లౌపేట, 6వలైను

ఒంగోలు-523001, ప్రకాశంజిల్లా

సెల్ : 9704255416

**బ్యాంక్ అకౌంట్ వివరాలు :**

A/c Name: **K. Joseph**

A/c No.: **10957380353**

Bank: SBI Main Branch, Ongole

IFSC Code : SBIN0000890

## విషయసూచిక

| | | |
|---|---|---|
| సంపాదకీయం | ఎడిటర్ | 02 |
| తిమోతి | కొడవటికంటి | 03 |
| శాశ్వత రక్షణ | రెవ.డా॥కె.జోసఫ్‌గారు | 06 |
| లూదియ | రేచెల్ జోసఫ్ | 08 |
| మదర్ తెరీసా | | 10 |
| | బ్రదర్ కె. సామ్రాట్ | |
| దేవుడు-సిరి | ఐ.ఇ.ఆర్.యఫ్. డెస్క్ | 13 |
| డి.యన్.ఎ | ఐ.ఇ.ఆర్.యఫ్. డెస్క్ | 14 |
| సాక్ష్యము | శ్రీమతి రాశిగోయెల్ | 15 |
| బైబిలు కథలు- | ఎలీషా | 18 |
| | రెవ.డా॥కె.జోసఫ్‌గారు | |
| క్రొత్త కోణాలు | ఐ.ఇ.ఆర్.యఫ్. డెస్క్ | 20 |
| అక్షరయజ్ఞం - | బైబిల్ క్విజ్ | 24 |
| | శ్రీమతి కె.ప్రసన్న పరాక్రమ్‌గారు | |

INDIA EVANGELISTIC & RELIEF FELLOWSHIP

EVANGELISM
- Church Planting
- Evangelistic Crusades
- Pastor's Seminars
- Youth Ministry
- T.V.Ministry
- Magazine Ministry
- Audio Ministry
- Jail & Prison Ministry
- IERF International Ministry
- Hanna Women Ministries

RELIEF
- Orphanage
- Child Development Centers
- Education (U.C.L.I. Schools)
- Widows & Lepers Care
- Medical Assistance
- Help in Natural Calamity
- Flood Relief
- Mobile Medical Ministry
- Children Care Ministry

# సంపాదకీయం.....



ప్రియ పరిశుద్ధత పాఠకులకు ప్రభువు నామమున శుభాభివందనములు.

'పరిశుద్ధత' మాస పత్రికను ఆదరిస్తున్నందుకు మీకు మా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. పత్రిక పొందుచున్న వారిలో నూటికి 95 మంది కూడ ఒక్కసారయినా చందా పంపనివారే వున్నారు. వారికి పత్రిక పంపించకూడదని అనుకొంటే, మాకొచ్చే ఉత్తరాలలో నూటికి పది మేము మీ పత్రిక ఫలాని వారి దగ్గర చూచి ఆత్మీయ మేలులు పొందాము. కనుక మాకు కూడ ఈ క్రింది అడ్రసుకు పత్రిక పంపండి చందా పంపిస్తామని రాసిన వాళ్ళు ఉన్నారు. వారందరికి మేము యధార్ధమైన హృదయముతో పత్రిక వెంటనే పంపిస్తున్నాము. కాని అలా పత్రిక పొందిన వారు ఒక్కరయినా చందా పంపలేదు. కాని మేము పత్రిక పంపటం మానలేదు. మా చందాదారులలో కొందరు వారి స్నేహితులయిన వారికి కూడ వారే చందా కట్టి పత్రిక పంపమనిన వారున్నారు. కొందరు మేము ప్రతి నెలా 250 రూపాయలు ఇస్తామన్న వారు కూడా ఉన్నారు. కొందరు వారి శక్తికి మించి చందా ఇచ్చే కూడా వారున్నారు.

ఏది ఏమయినా, ఈ పత్రిక ప్రభువు నామమునకు మహిమ కలిగేటట్టు - అనేక ఆత్మలకు మేలు కలిగేటట్లుగా, ప్రతి పత్రిక ఒక సువార్తకునిగా పని చెయ్యాలని మేము ప్రభువుని ప్రార్థిస్తున్నాము. ఈ పత్రిక యాజమాన్యము ప్రభువుచే నడిపించబడి వ్యక్తిగతమైనందున, పోషిస్తున్నది ప్రభువు అయినందున మేము మా ఉద్దేశపూర్వకముగా ఈ పత్రికను ఎవరికి నిలుపు చేయలేదు. పత్రిక కావాలా? వద్దా? అని పోస్ట్‌కార్డ్ ద్వారా మేము అడిగితే కనీసం సమాధానం ఇవ్వని వాళ్ళకి వరుస క్రమంలో నిలుపు చేస్తున్నాము. కాబట్టి దేవుని కార్యము జరగాలి అనుకుంటే పత్రికను పొందేవాళ్లు కనీసం సంవత్సర చందా అయినా కట్టాలని అభ్యర్థిస్తున్నాము.

దయచేసి చందా కట్టని వాళ్ళు, మీ సంవత్సర చందా కట్టి పత్రిక అభివృద్ధికి తోడ్పడవలసినదిగా కోరుచున్నాను. మీరు నెట్ బ్యాంకింగ్ ద్వారా ఆన్‌లైన్‌లో మనీ ట్రాన్స్‌ఫర్ చేయదలచి నట్లయితే మా అకౌంట్ నంబర్‌కి ట్రాన్స్‌ఫర్ చెయ్యండి. K. Joseph, A/c No. 10957380353, SBI Main Branch, Ongole, IFSC Code SBIN0000890. మీరు ఆన్‌లైన్‌లో మనీ ట్రాన్స్‌ఫర్ చేసినట్లయితే దయచేసి మాకు 9440217726 నంబర్‌కి ఫోన్ చేసి చెప్పండి లేదా మీ పేరు, పత్రిక అడ్రస్ లేబుల్ మీద మీ సీరియల్ నంబర్, ట్రాన్స్‌ఫర్ చేసిన మొత్తం SMS చెయ్యండి. దేవుడు మిమ్మును సదాకాలము దీవించును గాక! ఆమెన్!

–ఎడిటర్

**K. Joseph, SBI Main Branch, Ongole**
**A/c No. 10957380353**

| సీరియల్ నంబరు | |
|---|---|

సీరియల్

# తిమోతి

**19**

**(అపొస్తలుడు మూడవభాగం)**

**– కొడవటికంటి**

అకుల వ్రాసి యిచ్చిన పట్టీ చొప్పున డేరాలకు వేసే రంగులు కొనుక్కొని యూదుల సమాజమందిరానికి తూర్పున ఉన్న స్కెవయ ఇంటికి వస్తుంటే ఆ ఇంటి ముందు పెద్ద జనసమూహం కనిపించింది. తిమోతి అటుగా తిరిగి ఆ గుంపును సమీపిస్తుంటే తురన్న పాఠశాలలోని సభ్యుడు జాయేలు ఎదురు వచ్చి తిమోతిని పలకరించాడు.

"అక్కడ ఆ జనసమూహం ఏమిటి" అన్నాడు.

"అక్కడికి వెళ్తున్నారా? వద్దులేండి. రండి చెపుతాను" అని దారి ప్రక్కనే ఉన్న చెట్టు క్రింద మొదట్లో కట్టబడిన అరుగు మీద కూర్చున్నారు. జాయేలు గొంతు సవరించు కొని "అది స్కెవయ్యగారిల్లు" అన్నాడు. ఔనన్నట్లు తలూపాడు తిమోతి. అతనికి ఏడుగురు మగపిల్లలు. స్కెవయ బాగా సంపాదించాడు. అందువల్ల కొడుకులందరూ అప్రయోజకులయ్యారు. వారిలో పెద్దవారిద్దరు మొన్నటిదాక రాజైన సొలొమోను అనుచరులమని చెప్పుకుంటూ సొలొమోను చెప్పిన కొన్ని మంత్రములు భూతవైద్యమును చేస్తుంటారు.

"సొలొమోను అనుచరులంటే ఏమిటి?" అన్నాడు తిమోతి. "భూతొబ్బటున" దయ్యాలను వశపరచుకొని వెళ్ళగొట్టె మంత్రాలను వ్రాశాడని యూదులందరు నమ్ముతారు. ఆ మంత్రాలు హోజర్సు, సాలోను అనే ఇద్దరు కుమారులు నేర్చుకొని ఉపయోగిస్తున్నారని వదంతి.

ఎలాగంటే, ఎవరైనా దయ్యము పట్టిన వారిని వారి దగ్గరకు తీసుకొని వస్తే ఒక గుండ్రని చక్రానికి, ఒక రహస్యమైన పేరున్న వేరుముక్కను దారంలో పట్టిన వాని కన్నులలోనికి చూస్తూ తన ముక్కు నుండి పెద్దగా శబ్దం చేస్తుంటే ఆ దయ్యం పట్టిన వ్యక్తి నేల మీద పడిపోతాడు. అప్పుడు ఇంక ఎప్పుడూ కూడా ఆ వ్యక్తిని తాకవద్దని చెప్తూ దానికి నిదర్శనంగా దూరంగా పెట్టబడిన ఒక గిన్నెలో నీళ్ళు క్రిందకి వంచమంటారు. అలా ఆ నీళ్ళు క్రింద పడిపోవటం జనసమూహం చూస్తుంటారు.

"అలానే ఇప్పుడు కూడా వారు దయ్యాన్ని వెళ్ళగొట్టారా" అన్నాడు తిమోతి. జాయేలు చిన్నగా నవ్వి "పౌలుగారి పేరు వచ్చింది" అన్నాడు. "పౌలుగారి పేరా? ఎందుకు" అన్నాడు తిమోతి లేచి నిల్చుని.

ఈరోజు ఉదయం దయ్యము పట్టిన ఒక వ్యక్తిని తీసుకొని వస్తే వీరిద్దరు ఆ వ్యక్తి తల వెంట్రుకలు పట్టుకొని పౌలు ప్రకటించు యేసుతోడు మిమ్మును మంత్రించుచున్నాము అని అతని తలను క్రిందికి వంచబోయారు. కాని ఆ దయ్యము పట్టిన వ్యక్తి నేను యేసును గుర్తెరుగుదును, పౌలును కూడా ఎరుగుదును మీరెవరని వారిద్దరి వస్త్రములు లాగి వేసి ముక్కలు ముక్కలుగా చించివేసి, గాయపరచి వెళ్ళిపోయాడు. అప్పుడు వారిద్దరి శరీరములో చాలా నెత్తురు వచ్చింది. ఈ గొడవకి జనమంతా మూగారు. అందరి నోటా పౌలుగారి మాటే" అన్నాడు. "పౌలుగారి సేవ ఫలించే కొద్ది సాతాను అవిశ్రాంతమైన కార్యక్రమాలు పెట్టుకుంది" అన్నాడు తిమోతి.

ఆగష్టు నెల మొదటి వారము రోమా నుండి జూలియస్ సిలునియస్ అకయకు అధిపతిగా వచ్చాడు. ఇతను నీరో చక్రవర్తి యొక్క ప్రధానమంత్రి తమ్ముడు.

అతను వచ్చిన వారం రోజులకే విషప్రయోగంచే మరణించాడు. ఈ హత్యానేరం క్రింద ఎఫెసులోని ప్రముఖులను కొందరిని చెరసాలలో వేశారు. వారిలో పౌలు ఒకడు. ఇది యూదుల కుట్రలో ఒకభాగం. ఇది చాలా భయంకరమైన పరిస్థితి రోమా సామ్రాజ్యంలో

మరణశిక్ష చాలా తేలికగా విధిస్తారు. నేరాభియోగం క్రింద చెరలో వేయించబడినవారు, తీర్పు అనేది జరగకుండా మరణించిన వారు ఎందరో కలరు.

ఎఫెసులో చెరసాలలు రోమా పట్టణపు చెరసాల లంతా కఠినమైనవి కావు. అవి నేలలో ఉండేవి కావు. సరిపోయే గాలి, వెలుతురు ప్రసరిస్తుంటాయి. బయట నుండి వచ్చే స్నేహితులకు అనుమతి లభిస్తుంది. చెరసాల లో ఉన్న సైనికులలో ఇద్దరు తురన్న పాఠశాల విద్యార్థు లు, అందువల్ల పౌలుకి కొన్ని వసతులు ఎక్కువగా కల్పించబడ్డాయి. ప్రతిరోజు రాత్రి భోజన సమయంలో పౌలు దేవుని వాక్యమును ఖైదీలకు బోధించేవాడు.

పౌలుని చూసి వస్తున్న తిమోతి పరధ్యానంగా నడుస్తున్నాడు. ఎవరో తన పేరు పిలిచినట్లుగా అనిపించి ఆగి వెనక్కి చూశాడు. ఎవరూ కనిపించలేదు. మరలా తిరిగి నడవబోయేటప్పుడు తన పేరు పెట్టి ఎవరో పిలుస్తున్నారు. ఆగి ప్రక్కనే ఉన్న పెద్ద చెట్టు వైపు చూశా డు. నీడ కనిపిస్తుంది. ముందు కొంచెం భయమేసింది. కాని ఆ గొంతు బాగా పరిచయమున్న గొంతే. “ఎవరూ” అన్నాడు. కాని సమాధానం లేదు. అటు ఇటు చూశాడు. బాట మీద ఎవరూ నడవటం లేదు. చెట్టు చాటున ఉన్న మనిషి ఎవరో బాట మీదకి రావటానికి భయపడు తున్నట్లుగా తెలుస్తుంది. చెట్టు దగ్గరగా వెళ్ళి చూస్తే ఒనేసిము.

“ఏంటీ ఇక్కడున్నావు? కొలస్సై నుండి ఎప్పుడొ చ్చావు?” అన్నాడు ఆత్రంగా అనుమానంగా.

ఆరడుగుల మనిషి చిన్నపిల్లవానివలె చిన్నగా బయటకు శబ్దం రాకుండా ఏడుస్తున్నాడు. దగ్గరగా వెళ్ళి చెయ్యిపట్టుకొని “ఏమైంది, భయంలేదు, చెప్పు” అన్నాడు.

“అరె, అదేమిటి? నీకేమి భయంలేదు, నాతోరా” అని దారితీశాడు. ఒనేసిము తలగుడ్డ ముఖం మీదకు కప్పుకొని అన్నాడు. ఇంటికి వచ్చిన తర్వాత అకుల, ప్రిస్కిల్ల, తీతుకు పరిచయం చేశాడు.

కొలస్సైలో ఉండే ఫిలేమోను పేరు తెలియని క్రైస్తవు లు ఎఫెసులో లేరు. అతను ధనవంతుడు, మంచివాడు. మరి ముఖ్యంగా శిష్యుడు. అకుల, ప్రిస్కిల్ల అతనిని గురించి విన్నారు. కాని ఎన్నడూ చూడలేదు. పౌలుని అతను ప్రేమగా చూశాడు. మరునాడు పౌలు యొద్దకు ఒనేసిమును తీసికొని వెళ్ళాడు. ఒనేసిమును తన యొద్ద ఉండనిచ్చి వెళ్ళమన్నాడు పౌలు. పౌలు దగ్గరుండి రాత్రి పండుకొనడానికి మాత్రం ఇంటికి వచ్చేవాడు. పగలంతా చెరసాలలోని పౌలు యొద్దనే ఉడేవాడు. ఒనేసిము వచ్చిన తర్వాత తిమోతికి పౌలు పరిచర్య ఏ మాత్రము లేకుండా పోయింది. రోజురోజుకి ఒనేసిము ముఖంలో మార్పు ఇంట్లో అందరూ గమనించారు. అతని హృదయంలో మార్పు అతని ప్రవర్తనలో మార్పు.

ఒక నెల గడచిన తర్వాత రోమా పట్టణం నుండి అధికారులు ఎఫెసులో ఉన్న ప్రేతోర్యమునకు వచ్చారు. జూలియస్ హత్య విషయం దర్యాప్తుకి వచ్చారు. ఇది ఒక మంచి మలుపు. సాధారణంగా కొన్ని సంవత్సరాలు జరిగితే కాని దర్యాప్తు జరగదు. ఈ లోపల అభియోగం మోపబడిన వారు చెరసాలలోనే మాయమైపోతారు. ఈ విషయం పౌలుకి తెలుసు. అందుకనే ఆయన తన పరిచర్య ఈ పట్టణంలోనే ఈ చెరసాలలోనే ముగుస్తుందే మోనని అంటుండేవాడు.

బబులోను నుండి తిరిగి వచ్చిన మార్కు యెరూషలే ము నుండి నేరుగా ఎఫెసు వచ్చాడు. ఫిలిప్పీ నుండి లూకా వచ్చాడు. రోమా నుండి వచ్చిన న్యాయాధిపతులు దర్యాప్తు పూర్తి చేసుకొని వెళ్ళిపోయిన తర్వాత పౌలుకి తను త్వరలో విడుదల అవుతానని నమ్మకము కలిగిం చింది. ఎఫెసు పట్టణంలో ఎందరో భాగ్యవంతులు, పలు కుబడి కలిగిన రాజకీయవేత్తలు పౌలు స్నేహితులుగా మారినందుననే ఈ చెరసాల ప్రాప్తించింది. అయితే వారి కృషివల్లనే విడుదల త్వరలో దొరుకుతుంది.

ఒనేసిమును పిలిచి ప్రయాణానికి సిద్ధపడమని

చెప్పారు. తుకికు ఒనేసిముతో కలిసి కొలస్సై వెళ్ళవలసి ఉంది. ఒనేసిమునకు కొంచెం సంతోషం కలిగింది. పౌలుని విడిచి వెళ్ళాలంటే దుఃఖంగానే ఉంది. పౌలు మాటంటే ఫిలేమోనుకి వేదవాక్కు. తుకికు కూడా తనతో వస్తున్నాడు కాబట్టి ఆదరణ. ఒనేసిము కొలస్సై ప్రయాణం అయిన వారం రోజులకు పౌలుకి విడుదల అయింది. చెరసాలలో ఆయన చాలా బలహీనమైనప్పటికీ ఆయన విశ్రాంతి మాత్రం కోరుకోడు. వాక్యం ప్రకటించకుండా ఉండటం, సమయం, అసమయం అని లేదు. కనీసం డేరాలు కుట్టకుండా పండుకొని విశ్రాంతి తీసుకోమని తిమోతి బ్రతిమాలినా ఒప్పుకోలేదు. అసలు డేరాల ద్వారా ఎక్కువ సేవ జరుగుతుంది అనేవాడు. కర్మాగారంలో పనిచేసేటప్పుడు వినియోగ దారులకు రక్షణ సువార్త ప్రకటించటం వారు లేనప్పుడు అకుల ప్రిస్కిల్లాతో ప్రభువు వాక్యం పంచుకోవటం.

లూకా తన సంఘానికి వెళ్ళిపోయారు. మార్కు కూడా యెరూషలేము వెళ్ళిపోయాడు. కొన్నాళ్ళకు పౌలుకి పూర్తి స్వస్థత కలిగింది. తిమోతిని పిలిచి "మనం త్వరలోనే యెరూషలేముకు వెళ్తాము. ఈ లోపల నువ్వు మాసిదోనియకు ఎరస్తుతో కలసి వెళ్ళి తిరిగి వెంటనే రావలసిందని" చెప్పాడు. మనం యెరూషలేము వెళ్ళిన తరువాత రోమా పట్టణం వెళ్ళవలసి ఉంది. కనుక ఈ విషయం ప్రార్థించమని చెప్పాడు.

మరునాడు సంఘమంతటిని కూర్చి, వారిలో అధ్యక్షుని, పరిచారకులను, సువార్తికులను ఏర్పాటు చేశాడు. ఈ కార్యక్రమంలో అకుల, ప్రిస్కిల్లాకు ఎటువంటి స్థానము కల్పించలేదు. చాలా సంవత్సరాల క్రితం లుస్త్రలో సంఘ మంతటిలో విశ్వాసులకు పరిచారకులను ఏర్పరచినప్పుడు పౌలు తమకు ఎటువంటి బాధ్యత అప్పచెప్పకుండటం గుర్తుకొచ్చింది. వారు బయలుదేరి వెళ్ళేటప్పుడు ఒక నెల లోపల తిరిగి ఎఫెసుకు రమ్మన్నాడు. వచ్చేటప్పుడు లూకాను కూడా తీసుకొని రమ్మన్నాడు. అయిదవ నెలలో అర్తెమి దేవత సంవత్సర ఉత్సవాలు వారం రోజుల పాటు జరుగుతాయి. ఈజియన్ సముద్ర ప్రాంతం వారు మధ్యధరా సముద్ర వాసులు ఒకరేంటి ప్రపంచ మంతటి నుండి ఉత్సవాలు చూడటానికి ప్రజలు వస్తారు. ఎఫెసు పట్టణమంతా ప్రజలతో నిండిపోతుంది. అప్పుడు సువార్త సేవ బాగా జరుగుతుంది. ఇప్పటికి రెండు ఉత్సవాలు చూశారు. ఇది మూడవ సంవత్సరాంత ఉత్సవం. పండుగ ఇంకా వారం రోజులు ఉండగా రోమా సైన్యం చాలామంది పట్టణంలో దిగారు. పండుగ జరిగినన్నాళ్ళు వారు ఇక్కడ అల్లర్లు జరగకుండా చూస్తారు. అన్నీ దేశాల ప్రజలు పట్టణాన్ని నింపివేస్తారు. అందువల్ల ధరలు ఎక్కువగా పెరిగిపోతాయి. పండుగ సమయానికి తిమోతి, ఎరస్తు, లూకా ఎఫెసు చేరారు. పండుగలో మూడవ రోజున విగ్రహపూజ రెండవ రోజున దేవాలయ ప్రతిమలు, వెండిగుళ్ళు వేలల్లో అమ్ముడుపోతాయి. అందువల్ల ఎఫెసులోని ప్రజలు ఎక్కువమంది స్థానిక కంసాలుల వద్ద ఎక్కువ సంఖ్యలో గుళ్ళు తక్కువ ధరలోనే కొని పండుగలలో అమ్మి డబ్బు సంపాదిస్తారు.

పోయిన సంవత్సరం అమ్ముడు పోయిన గుళ్ళ సంఖ్య చాలా తక్కువ అని అనుకుంటే ఈ సంవత్సరం, పోయిన సంవత్సరం అమ్ముడు పోయినన్ని కూడా అమ్ముడు పోలేదు" అన్నాడు. **(సశేషం)**


**మీరు బ్యాంక్ అకౌంట్ ద్వారా చందా పంపవలసిన బ్యాంక్ అకౌంట్ వివరాలు**

| | |
|---|---|
| Name | : K. Joseph |
| A/c Number | : 10957380353 |
| Bank | : State Bank of India<br>Main Branch, Ongole |
| IFSC Code | : SBIN0000890 |

మీ చందాను నెట్‌బ్యాంకింగ్ ద్వారానే పంపాలి. చందా పంపిన తర్వాత 9440217726 కి ఫోన్ చేసి చెప్పాలి లేదా మీరు కట్టిన మొత్తము, ట్రాన్‌సాక్షన్ నంబరు మెసేజ్ చెయ్యాలి.



# శాశ్వత రక్షణ

రెవ.డా॥ కె.జోసఫ్

ఒక గొప్ప వ్యాపారైన తండ్రి తన బిడ్డలు తన తరువాత తన కార్యక్రమాలు స్వీకరించటానికి వారికి ఏ విధమైన తర్ఫీదు ఇస్తాడో ఆ తరువాత వారికి తన పని అప్పజెప్పడానికి వారి పరిపూర్ణతకు ఏ విధంగా కనిపెట్టి వుంటాడో ఆ విధంగానే మన పరలోకపు తండ్రి మనకు క్రీస్తుయేసు మూలరాయిగా తర్ఫీదును ఇచ్చి క్రీస్తుయేసుకు సమానమైన పరిపూర్ణతకు మనలను తీసుకొని వచ్చి సృష్టి కార్యమును మనకు అప్ప జెప్పుటకు వేచియున్నాడు. కనుక మనము పొందబోవు భాగ్యము ముందు ఇప్పటి కాలపు మన శిక్షణకు సంబంధించిన శ్రమ అల్పమైనది (రోమా 8:18-23). కనుక మన ముందున్న పందెములో ఓపికగా పరుగెత్తుదము (హెబ్రీ. 12:1).

ప్రేమా స్వరూపియైన దేవుడు ఈ పుస్తకమును చదువు తున్న ప్రతి ఒక్కరికి తన అమూల్య శాశ్వత సంకల్పము అర్ధమగునట్లు సహాయపడునుగాక! ఈ గొప్ప రక్షణలో మనమందరము ప్రేమా స్వరూపియైన మన తండ్రిని సంతోషపరచు విధంగా నడుచుకొందుము గాక!

రెండవ భాగము

### హెబ్రీ పత్రిక యొక్క ఉపోద్ఘాతము మరియు 6వ అధ్యాయము యొక్క వివరణ

ప్రియ సహోదరి సహోదరులారా! నా మనసులో వున్న ఒక ఆలోచనను మీ ముందుంచాలని పరిశుద్ధాత్మ దేవుడు నాకిచ్చిన తలంపే మీ చేతుల్లో వున్న ఈ పుస్తకం. మనం హెబ్రీ పత్రికలో 6,10 అధ్యాయాలు చదువుతున్నప్పుడు ఇందులోనున్న కొన్ని వచనములు విశ్వాసులు ఒకసారి తప్పిపోతే వారు మరలా రక్షింపబడుటకు ఆస్కారము లేనట్లుగా కనబడుతుంది. ఇది చాలామంది విశ్వాసులను నిరుత్సాహపరచే విషయం. అలా ఎన్నటికీ కాదు. అసలు పౌలుగారు వ్రాసిన సందర్భమే వేరు. ఈ విషయం విశ్వా సులకు తేటగా వివరించడానికే ఈ పుస్తకం వ్రాయబడింది. నిష్పక్షపాతంగా, ప్రార్థనాపూర్వకంగా దీనిని చదివి ఆలోచిం చవలసినదిగా మనవి.

బైబిలులో వ్రాయబడినవన్నీ పరిశుద్ధాత్మచేత ప్రేరేపింప బడి వ్రాయబడినవి. కనుక ప్రకృతి సంబంధమైన మను ష్యుడు ఈ (ఆత్మ సంబంధమైన) విషయములు గ్రహింపలేడు (1కొరింథీ. 2:14). ఎంత భక్తుడైనప్పటికీ, నిష్ఠాగరిష్టుడు అయినప్పటికీ లోకసంబంధమైన జ్ఞానం ఎంత ఉన్నప్పటికీ దేవుని యొక్క వాక్యంలోని మర్మములు గ్రహించలేరు. తన స్వబుద్ధిని ఆధారం చేసుకొనక వినయమైన మనస్సుతో పరిశుద్ధాత్మ దేవుడు అనుగ్రహించు జ్ఞానముతో దేవుని సన్నిధిలో ధ్యానించిప్పుడు మాత్రమే ఆత్మను రక్షించుటకు శక్తిగల వాక్యములోని మర్మములు మనకు బయలు పరచబడును (యాకోబు 1:21).

బైబిలులోని వాక్యములను, బైబిలులోని ఇతర గ్రంథ ములలో వ్రాయబడిన వాక్యములతో సరిచూసుకుంటూ అర్థం చేసుకోవాలి కాని మనుష్య జ్ఞానమును బట్టిగాని ఇచ్చునుబట్టిగాని, లేఖనములు వ్రాయబడలేదు. పరిశుద్ధాత్మ మూలంగా ప్రేరేపింపబడినవారై దేవుని మూలముగా కల్గినవి. (2తిమో. 3:16, 2పేతు. 1:20,21) ప్రవచనము అనగా భవిష్యత్తుని తెల్పునది మాత్రమే కాదు అందరూ హెచ్చరిక పొందునట్లును నేర్చుకొనునట్లును చెప్పబడు దైవ వాక్యము. హెబ్రీ పత్రిక, యేసుక్రీస్తు దేవుని కుమారుడని

ఆయా సమయములలో, నానా విధములుగా ప్రవక్తల ద్వారా మాట్లాడిన దేవుడు, ఈ అంత్య దినములలో తాను మానవులతో మాట్లాడినట్లు మొదలవుతుంది.

హెబ్రీ గ్రంథం చదివి అర్థం చేసుకునే ముందు, ఈ హెబ్రీ పత్రిక క్రీస్తు యేసు యొక్క ప్రధాన యాజకత్వం గురించి వెయ్యేండ్ల పరిపాలన అంటే నిత్యజీవము కాదు, నిత్యజీవానికి ఆది, అంతము లేదు. ఈ లోక సంబంధమైన జీవితమును గూర్చి అయినను, నిత్యజీవమును గురించి అయినను కాక క్రీస్తు యొక్క వెయ్యేండ్ల పరిపాలనలోని జీవన విధానాన్ని తెలియజేస్తుంది. (హెబ్రీ. 2:5) మనం పైన చెప్పిన విధంగా వాక్యముతో వాక్యమును సరిచూసుకొనుట చేతనే మనం దేవుని వాక్యమును గ్రహించగలము. హెబ్రీ పత్రిక 6వ అధ్యాయం అనేకులను నిరుత్సాహపరచే రీతిగాను, అసలు ఏ మానవుడు రక్షణలో కొనసాగలేడు అనే విధంగా కనబడుతుంది. అయితే అది సరికాదు. ఈ భాగము ఇశ్రాయేలీయుల ఐగుప్తు చెర నుండి విముక్తి, సీనాయి అరణ్యవాసం, వాగ్దాన దేశం అయిన కానాను చేరలేకపోవడం తెలియజేయబడుతుంది. ద్వితీయోపదేశకాండం మొదటి 10 అధ్యాయాలలో ఐగుప్తు చెర నుండి కానాను దేశంలో ప్రవేశించుటకు సిద్ధం అయ్యే వరకు ఇశ్రాయేలీయులతో దేవుడు వ్యవహరించిన విధానము అర్థం అవుతుంది. హెబ్రీ పత్రిక సరిగ్గా అర్థం చేసుకోవడానికి దయచేసి ద్వితీయోపదేశకాండం మొదటి పది అధ్యాయాలు చదువవలసినదిగా మనవి చేస్తున్నాను. ఈ సత్య వాక్యము మనకు బోధ కలుగు నిమిత్తం వ్రాయబడినదనియు, అంతమాత్రమే కాక ఈ సంగతులు వారికి దృష్టాంతంగా సంభవించి, యుగాంతమందున్న మనకు బుద్ధి కలుగుటకై వ్రాయబడెను అని గ్రహించవలెను (రోమా 15:4, 1కొరింథి. 10:11).

ఇశ్రాయేలీయులు భయంకరమైన దాస్యములో అనగా దాసుల గృహములో బంధింపబడిన జనాంగముగా ఉన్నట్లు మనము ద్వితీ. 5:6లో చూస్తున్నాము. వారు చేయుచున్న వెట్టి పనులనుబట్టి వారు నిట్టూర్పులు విడుచుచు పెట్టిన మొఱ్ఱలను బట్టి దేవుడు వారియందు కనికరపడి వారిని విడిపించుటకు దిగి వచ్చియున్నాడని అర్థమవుతుంది (నిర్గమ. 2:23, 3:8). అదే విధంగా రోమా 6:17లో వ్రాయబడిన ప్రకారము ఇశ్రాయేలీయులు ఫరో అధికారము క్రింద దాసత్వములో ఉన్నట్లు మనము కూడా మరణాధికారముగల సాతాను క్రింద దాసులుగా ఉంటున్నాము. ఇశ్రాయేలీయులు తమ్మును తాము ఫరో అధికారము నుండి రక్షించుకోలేకుండా ఉన్నప్పుడు దేవుడు మోషేను పంపి విడుదల చేసిన విధంగా పాపమనే దాస్యములో విడుదల పొందలేక (మన నీతితోగాని, భక్తితోగాని, బలులతోగాని మనల్ని మనం రక్షించుకోలేక) మన అతిక్రమముల ద్వారా మనం చచ్చినవారమై (ఎఫెసీ. 2:1) యుండగా, దేవుడు తన అపారమైన ప్రేమలో విశేష కనికరము చొప్పున (ఎఫెసీ. 2:4) క్రీస్తుతో కూడా మనలను బ్రతికించెను. అంతమాత్రమే కాక ఎందరు తన కుమారుని అంగీకరించుదురో వారు నశింపక నిత్యజీవము పొందునట్లుగా ఏర్పాటు చేసెను (యోహా. 3:16). తన ప్రజలైన ఇశ్రాయేలీయులను బానిసత్వం నుంచి విడిపించుటకు దేవుడు ఐగుప్తీయుల దేవతలకు తీర్పు తీర్చవలసి వచ్చింది (నిర్గ. 12:12). నిజం చెప్పాలంటే ఐగుప్తు విగ్రహములు దయ్యములే కాని దేవుళ్ళు కారు. ఉదా: దానియేలు 10:13-20 చదివితే వీటిని గురించి మనకు తెలుస్తుంది. అదేవిధంగా మన పాప దాసత్వ విడుదల కొరకు మరణాధికారముగల ఈ లోకాధికారియైన సాతానుడు తీర్పు తీర్చబడవలసియున్నది (యోహాను 16:10, హెబ్రీ. 2:14,15, కొలస్సీ. 1:13).

దేవుడు పరిశుద్ధుడు, నీతిమంతుడు, ఆడినమాట తప్పనివాడు. పాపము వలన వచ్చు జీతము మరణము (రోమా 6:23). అయితే ఈ మరణము నుండి తప్పించబడుటకు విమోచన క్రయధనంగా ఇంకొకరు చట్టపరంగా బలిచేయబడాలి. ఈ బలి చేయబడునది మచ్చ, డాగు లేనిదిగా వుండాలి. కనుక మరణ దాసత్వంలో ఉన్న ఇశ్రాయేలీయులు విడిపించబడుటకు దేవుడే ఒక గొర్రెపిల్లను బలిచేసి, దాని రక్తమును ద్వారబంధముల మీద ప్రోక్షించుమని, మాంసమును కాల్చి తినమని సెలవిచ్చాడు. కనుక గొర్రెపిల్ల రక్తము ద్వారా ఇశ్రాయేలీయులు దాసత్వము నుండి విడిపించబడ్డారు. **(సశేషం)**

స్త్రీల విభాగము

# లూదియ



శ్రీమతి కె. రేచల్ జోసఫ్,
హన్నా ఉమెన్స్ ప్రెసిడెంట్

క్రైస్తవ విశ్వాసులకు లూదియ పరిచయం అవసరం లేని పేరు. అలాంటి లూదియను గురించి బైబిల్లో రెండు వచనాలలో మాత్రమే (అ.కా 16:14,40) వ్రాయబడింది. బైబిల్లో ప్రస్తావించిన రెండు వచనాలను ధ్యానిద్దాం.

పౌలు, దర్శనం చేత ప్రేరేపింపబడి మాసిదోనియలోని ఫిలిప్పీ ప్రాంతానికి సువార్త అందించడానికి వచ్చి విశ్రాంతి దినమున ప్రార్థన జరుగును అని నదీతీరాన కూర్చుని, అక్కడ కూడి ఉన్న స్త్రీలకు దేవుని వాక్యం చెప్తున్నప్పుడు లూదియా అనే స్త్రీ కూడ అక్కడ ఉంది.

"*లూదియయను దైవభక్తిగల యొక స్త్రీ వినుచుండెను. ఆమె ఊదారంగు పొడిని అమ్ము తుయతైర పట్టణస్తురాలు. ప్రభువు ఆమె హృదయమును తెరచెను గనుక పౌలు చెప్పిన మాటలయందు లక్ష్యముంచెను*" అ.కా 16:14

**దైవభక్తిగల స్త్రీ :** తుయతైర ప్రాచీన గ్రీకు పట్టణం. ఊదారంగు పొడి అమ్మకంలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన పట్టణం. సముద్ర తీరం ఉండడంతో మంచి వర్తక కేంద్రంగా ఉంది. ఊదా రంగు పొడిని ప్రపంచానికి పరిచయం చేసిన పట్టణం తుయతైర. ప్రపంచ స్థాయి వ్యాపారం జరుగు తున్నందున తుయతైర, వివిధ రకాల సామాజిక వర్గాల ప్రజలతో, రకరకాల ఆచారాలు, రకరకాల వ్యవహార శైలితో మిళితమైన పట్టణంగా ఉంది.

లూదియ రకరకాల ఆచారాలు పాటించే జనుల మధ్య ఉన్నప్పటికి ఆమె దైవభక్తిని కలిగి ఉంది. లూదియ ఊదారంగు పొడిని అమ్ము స్త్రీ, అంటే బహుశ ఆమె వ్యాపారం రిత్యా సమాజంలో ప్రాముఖ్యమైన స్త్రీ అయి ఉండవచ్చు. బహుశా ఆమె ధనవంతురాలు అయి ఉండ వచ్చు. తన ఆస్తి, సమాజంలో తన స్థితి దేవుని పట్ల ఆమె కున్న ఆసక్తి, తృష్ణను తగ్గించలేకపోయాయి. లూదియ తను ఉంటున్న సమాజంలోని రకరకాల ఆచారాలకు తల ఒగ్గక, యూదా మత ఆచారాలను కొనసాగించి దేవుని పట్ల తన భక్తిని కనపరచింది. తన చుట్టూ ఉన్న సమాజానికి విరుద్ధంగా దైవభక్తిని కొనసాగించడం కష్టతరమైనప్పటికిని, దేవుని పట్ల లూదియకు ఉన్న ఆసక్తి, ఆమె తన భక్తిని కొనసాగించడానికి కారణమైంది.

మరి మనమెలాంటి దైవభక్తిని కలిగియున్నామో ఆలోచిం చాలి, మన భక్తి మన చుట్టూ ఉన్న సామాజిక స్థితిగతులను బట్టి మారని చెక్కు చెదరని భక్తిని కలిగియున్నామా? లేక సమాజంలోని హోదా, ధన స్థితి మన భక్తిని ప్రభావితం చేస్తుందా? పాఠకులు ఆలోచించ మనవి.

**ప్రాధాన్యత:** లూదియ వ్యాపారస్తురాలైనప్పటికి పౌలు ప్రసంగిస్తున్నప్పుడు ఆమె తన వ్యాపారం కంటే దేవుని మాటలు వినుటకు ప్రాధాన్యత ఇచ్చినట్లు చూస్తున్నాం. ప్రతిరోజు చేసే తన పని, తన జీవనోపాధి, సమాజంలో తన స్థితికి కారణమైన వ్యాపారాన్ని పక్కన పెట్టి దేవుని వాక్యాన్ని విన్నది. అంటే, బహుశ ఎప్పటినుండో ఆమె దేవుని మాటలు వినాలి అనే ఆశ కలిగి ఉండి ఉండవచ్చును

***ఏలయనగా ఆశ కలిగిన ప్రాణమును ఆయన తృప్తి పరచియున్నాడు. కీర్తనలు 107:9***

ఎప్పుడైతే లూదియ పౌలు మాటలు విన్నదో అజ్ఞానంతోను, అమాయకత్వంతోను రకరకాల సందేహా లతోను మూయబడి ఉన్న ఆమె హృదయం, దేవుని వాక్యపు వెలుగులో తెరువబడింది. ప్రభువు ఆమె హృదయం తెరచెను

అని వ్రాయబడింది అంటే ఎప్పుడైతే దేవుని వాక్యాన్ని వినుటకు ప్రాధాన్యత ఇచ్చిందో, అప్పుడు దైవికమైన స్పష్టత ఆమె హృదయంలో కలిగింది.

**లక్ష్యముంచుట:** ఎప్పుడైతే తన హృదయం తెరవబడిందో అప్పుడు లూదియ పౌలు చెప్పిన మాటలయందు లక్ష్యముంచింది. అంటే పౌలు చెప్పిన మాటలు నమ్మి వాటి ప్రకారం చేయడానికి హృదయంలో నిశ్చయించుకుంది. ఆమె నిశ్చయతకు కూడ రకరకాల సామాజిక, మతపరమైన ఆటంకాలు కలిగి ఉండవచ్చు. కానీ ఆమె నిశ్చయత చాలా ధృఢమైనదిగా చూస్తున్నాం. నిశ్చయించుకున్న ప్రకారం ఆమె పొందిన విశ్వాసాన్ని రుజువుపరచుటకు ఆమె బాప్తిస్మాన్ని పొందింది.

**సువార్తికురాలు:** లూదియ మంచి సువార్తికురాలు. ఆమె తన ఇంటి వారికి సువార్తను ప్రకటించి వారికి కూడా దేవుని రక్షణను పరిచయం చేసి ఉండవచ్చు అందుకే ఆమె ఇంటివారు కూడా బాప్తిస్మము పొందినారు. అంతేకాదు లూదియ దేవుని సేవకులకు పరిచర్య చేసింది. పౌలు సీలలకు అవసరమైన సమయంలో ఆతిధ్యమిచ్చింది. అంతేకాదు ఫిలిప్పీ దేశంలో సువార్త వ్యాప్తికి సంఘ స్థాపనకు లూదియ తన వంతు సాయం చేసింది.

వినుట వలన విశ్వాసము పొందిన లూదియ ఆ విశ్వాసాన్ని కొనసాగించి, బాప్తిస్మము పొందటమే కాక తన కుటుంబాన్ని రక్షించుకుంది. కాబట్టి నేటి క్రైస్తవ వనితలు వాక్య విరోధమైన సమాజ ఆచారాలను ఎదుర్కోగల ధృఢమైన విశ్వాసం కలిగి ఉండాలి. కేవలం వ్యక్తిగత రక్షణే కాకుండా కుటుంబం రక్షణకై లూదియవలె పట్టుదల, విశ్వాసం కలిగి కుటుంబాన్ని దేవునిలో కట్టుటకు ప్రయాస పడాలి. అంతేకాక ప్రతి స్త్రీ సంఘ పరిచర్యలో, సువార్త సేవలో లూదియవలె దేవుని సేవకులకు సేవ చేసి సువార్త వ్యాప్తిలో పాలుపంపులు పొందుకోవాలని ప్రార్ధించుదాము. ఆలాగు చేయుటకు దేవదేవుడు సహాయం చేయును గాక ఆమెన్!


**ఇంటర్నెట్‌లో 'పరిశుద్ధత' మాసపత్రిక కొరకు ఈ క్రింది వెబ్‌సైట్ సందర్శించండి**

Read Our Internet Edition @

**www.holinessmagazine.com**



**హన్నాకృప**

**క్రిస్టియన్ బుక్ సెంటర్**

**రైల్వేస్టేషన్ రోడ్, క్లాపేట, 6వ లైను, ఒంగోలు-523001, ఫోన్: 9440217726**

**మా వద్ద అన్నిరకముల బైబిల్స్, సండేస్కూల్ మెటీరియల్, సండేస్కూల్ బైబిల్ గేమ్స్ మొదలగునవి లభించును. మీకు కావలసిన బైబిల్స్, సండేస్కూల్ మెటీరియల్ ఈ క్రింది వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో బుక్ చేసుకోవచ్చును**

**www.onlinetelugubible.net**



14

# మదర్‌తెరీసా

బ్రదర్ కె.సామ్రాట్

మీరొచ్చే దారిలో ఎవరూ నిరాదరణకు, అలక్ష్యానికి గురికాకూడదు. అలజడికి లోను కాకూడదు. చుట్టూ ఇంత ప్రపంచం ఉంటే ఏమీ పట్టనట్లు ఎలా ఉంటాం? ఎవరికి ఎవరూ ఏమీ కామన్న భావన అన్నిటికన్నా ప్రాణాంతకమైన అనారోగ్యం. తల్లే తన కడుపులోని బిడ్డను చంపుకోవడం లాంటిది. మనిషిపై మనిషి మమకారం పెంచుకోవాలి. మనిషిలో దేవుడిని అన్వేషించాలి. అసహనంలో, అల్లర్లలో, అస్థిరత్వంలో, ధ్వని కాలుష్యాలలో భగవత్ స్వరూపాన్ని దర్శించలేం. నిశ్శబ్ద ప్రియుడాయన. ప్రకృతిని చూడండి. చెట్లు, పూలు, గడ్డి ఎంత ఘనంగా ఎదుగుతాయో. తలెత్తి నక్షత్రాలను చూడండి, సూర్యచంద్రులను చూడండి. వాటి భ్రమణం ఎంత నిశ్శబ్దంగా ఉంటుందో. ఆత్మలను స్పృశించాలంటే మనసు ప్రశాంతంగా ఉండాలి. మనసు ధ్యాన మందిరం కావాలి. ప్రపంచ శాంతి కోసం ప్రతిఒక్కరు బాధ్యత తీసుకోవాలి. మన ఒక్కరి వల్ల ఏమౌతుందని ఆలోచించకపోతే ఆ మేరకు సముద్రం తగ్గుతుంది. ప్రయత్నం ఏదీ వృధా కాదు. చిన్న ప్రయత్నాల్లో నమ్మకం కోల్పోతుంది. మన శక్తి వాటిలోంచే విస్తరిస్తుంది. భూగోళానికి దేవుడు రాసే ప్రేమ లేఖలో అక్షరాలమౌదాం రండి. మదర్ తెరీసా ఒక్క వాక్యం చెప్తే వేరేవాళ్ళు అర్థగంట బోధ చేసినంత సమానం.

మీరు పరిశుద్ధులై యుండవలెను. మీ దేవుడనైన యెహోవానగు నేను పరిశుద్ధుడనై యున్నాను (లేవీయకాండము 19:2). మనము ప్రతి ఒక్కరిని పరిశుద్ధత వైపు నడిపించడానికి సహాయపడే వారిగా ఉండాలని మదర్ తెరీసా చెబుతారు. ప్రతి ఒక్కరు పరిశుద్ధతతో నుండుటకు పిలువబడి, దానిలో పరిపూర్ణత సాధించుటకు పాటుపడాలి. మన పరలోకపు తండ్రి పరిపూర్ణుడు గనుక మనమును పరిపూర్ణులుగా ఉండ బద్ధులము (మత్తయి 5:48). మదర్ తెరీసాకు ప్రీస్ట్ అంటే నిజముగా మరొక క్రీస్తే. ఈనాటి ప్రపంచంలో అద్దంలో యేసుప్రభువును మనతో ఉండేట్లు చేసేవాడే ప్రీస్ట్. దేవుని యొక్క ప్రేమను ప్రపంచానికి చూపించే సజీవ వెలుగు. తండ్రి యొక్క చిత్తానుసారము, పూర్తిగా కుమారునితో వుండి పరిశుద్ధాత్మ నడిపింపుతో నడుచుకొని క్రీస్తు ప్రభువు యొక్క స్థానంలో మరో క్రీస్తుగా ఉన్నవారే ఈనాటి ప్రీస్ట్. పరిశుద్ధత అనేది వారికి ప్రత్యేకమేమీ కాదు. పరిశుద్ధత అనేది ప్రీస్ట్ చేసే కొలువైయున్నది. తండ్రియైన దేవుడు ప్రీస్టు జీవితములో క్రీస్తును కనబరచి ఆయన జీవితము ద్వారా ప్రేమను వ్యాపింపజేస్తాడు. పరిశుద్ధమైన ప్రీస్టులు ఉండుట వలన మదర్ తెరీసా, సిస్టర్స్ కూడా పరిశుద్ధతతో ప్రజలకు పరిశుద్ధమైన సేవ చేస్తారని చెబుతారు. ప్రతీ చోట ప్రజలు దేవుని తెలుసుకోవాలనే తృష్ణ మరియు దేవుని పరలోక జ్ఞానము ప్రీస్టు ద్వారా తీరుతుంది. ప్రీస్టు లేరంటే ఆరాధన లేదు, క్రీస్తు బల్లలో పాలుపంపులుండవు. అందువలన మదర్ తెరీసా తనకు మంచి ప్రీస్ట్‌లను ప్రసాదించమని ప్రార్థించేవారు.

మదర్ తెరీసా నన్‌గా తన స్వంత అనుభవం, క్రొత్తగా చేరిన నన్స్‌కు శిక్షణనిచ్చుటలో ఉపయోగపడేది. క్రీస్తు ప్రభువుకు పెళ్ళికియ్యబడిన వధువులు. పరమాత్ముని భార్యగా ఎంతో హుందాగా, పరిశుద్ధంగా లోబడి ఎంతో బాధ్యతాయుతంగా జీవితాన్ని గడపాలని బోధించేవారు. వినయము, విధేయతతో పరిశుద్ధతను సాధించవచ్చని మదర్ తెరీసా బోధించేవారు. కన్యకయైన మరియ ప్రభువు దాసురాలిగా తన హృదయం వినయ విధేయతలతో నిండినదై సృష్టికర్తను గర్భం దాల్చేంత పవిత్రంగా వుండి దేవునిచే ఎన్నుకోబడింది. దేవుని కార్యము తెలుసుకొనినదై, వెంటనే లోబడి దేవుని మాట చొప్పున జరుగునుగాక అని మరియ తన వినయ విధేయతలను చాటుకుంది. మదర్ తెరీసా కన్య మరియ

గురించి తన హృదయాంతరములోని ప్రేమాభిమానాన్ని ఎంతో గొప్పగా వివరించేది. కన్యకయైన మరియ ఆశ్చర్య రీతిగా దేవుని కృపనొందినదై, దేవుని అద్వితీయ కుమారుని తన గర్భమందు ధరించినది. ఆమె దేవాది దేవునికి తల్లి కాబోవుచు, తన బంధవురాలైన ఎలీసబెతుకు ఉపచారము చేయుటకు ఆనందముగా తనను తాను తగ్గించుకొని వెళ్ళినది. అప్పుడు సర్వమానవాళికి రక్షకుడు ఆమె గర్భమందుండినందున ఎలీసబెతు గర్భములోని శిశువు గంతులు వేసెనని, అదే ఆనందము, సంతోషము తీసుకొని వెళ్ళుటకు సిస్టర్స్ పిలుబడినారని, రక్షకుని ప్రేమ సర్వమానవాళికి తెలుపుచు, దేవుడు తనను తాను తగ్గించుకొని మన మధ్య పుట్టిన విధానాన్ని తెలుపుట ఎంత మంచి పిలుపు, ఆధిక్యత, సంతోషము యేసుప్రభువు తెలియని వారికి ఆయన ప్రేమను రుచి చూపించి, ఆయనను ఘనపరచి, ఆరాధించునట్లు చేయుట ఎంత భాగ్యము. ప్రభువైన యేసు విధేయతను చూస్తే శిలువపై మరణము పొందునంతటి విధేయత ఆయన చూపిన విధానము సిస్టర్స్ మరువకూడదని బోధించేవారు. యేసు ప్రభువుకు దగ్గరగుటకు ప్రార్థన ద్వారా మరియు దేవుడిచ్చు కృపను అంగీకరించి వినయ విధేయతలను ప్రదర్శించుటలోనే సాధ్యమని చెప్పేవారు. ఎంతమంచి అనుభవము పంచు కోవడము గదా.

1955వ సం॥లో లోయర్ సర్క్యులర్ రోడ్డులో మదర్ హౌస్ సమీపంలో ఒక పెద్ద రెండంతస్తుల భవనం అద్దెకు ఉన్నదని చెప్పినప్పుడు మదర్ తెరీసా వెళ్ళి చూశారు. ఇంత గొప్ప భవనంలో ఎన్నో గొప్ప కార్యాలను చేయడానికి వీలున్నది. చంటిబిడ్డలు, చిన్నపిల్లల కొరకు "నిర్మల శిశు భవన్" నెలకొల్పడానికి ఈ భవనం చాలా అనువుగా ఉంటుంది. ఇంకను పేదవారికి చేయనైయున్న కార్యక్రమా లకు కూడా ఉపయోగపడుతుంది. వెంటనే బెంగాల్ ముఖ్య మంత్రిగారిని కలవడానికి రైటర్ బంగళాకు వెళ్ళారు. డా॥బి.సి. రాయ్‌గారిని కలవడానికి నేరుగా అనుమతించారు. ఆయన తన పని ప్రక్కనపెట్టి "మీరు టీ తీసుకుంటారా మదర్" అని అడిగాడు. "మా సంస్థ నియమావళి ప్రకారము మదర్ హౌస్ బయట ఏ విధమైన ఆహార పానీయాలు తీసుకోము. ఎందుకంటే ఎంతోమంది నిరుపేదలను దర్శించినపుడు వారి దగ్గర ఏమీ లేకున్నా మాకు పెట్టాలని కష్టపడితే మా మనసు బాధగా ఉంటుంది. వారి దగ్గర అంగీకరించకుండా ఉన్నవారి దగ్గర తీసుకుంటే వ్యత్యాసపరచిన వారిమవుతాము. అందుకే మా నియమావళిలో ఈ అంశాన్ని చేర్చాము. గవర్నమెంటు నుండి కొంత ఆహారపదార్థాలు, మందులు సహాయం చేస్తే అవసరమైన వారికి ఉపయోగిస్తామ"ని మదర్ అభ్యర్థించారు. వాటి విషయమై తప్పక ఆలోచించి చేస్తామని ముఖ్యమంత్రి గారు హామీ ఇచ్చారు. అప్పుడు మదర్ తను వచ్చిన ముఖ్యమైన పని చంటిబిడ్డల విషయమై ప్రస్తావించారు. డా॥బి.సి.రాయ్ చాలాశ్రద్ధతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆ బిడ్డలు ఎలా ఉన్నారు? మెడికల్‌గా వారికి ఏ విధమైన చికిత్స చేస్తారు? ఎందరు బ్రతికారు? ఎక్కడ నుండి వారిని తీసుకుంటారు? వారి తల్లులు ఎవరు? ఏ బస్తీలలో సమస్య తీవ్రంగా ఉంది? మదర్ తెరీసా ఈ విషయాలన్నీ ముఖ్యమంత్రిగారికి వివరించి, మేము ఎక్కువ విషయాలలో పట్టించుకుంటూ ఎక్కువ చేస్తున్నామని మీరు అనుకుంటున్నారా అని అడిగారు. అలాగేమీ కాదు మదర్, ఇంకా ఎక్కువగా, గొప్పగా చేయండి. ఇలాంటి గొప్ప పనులకు డబ్బు లేకుండా కుంటుపడకూడదని అన్నారు. ఆమెకున్న విశ్వాసమే డా॥ రాయ్‌గారికి ఉన్నట్లు మదర్ అనుకున్నారు. నెలకు అయిదువేల రూపాయలకు ఆ భవనాన్ని అద్దెకు తీసుకునేందుకు గవర్నమెంటు వారు మంజూరు చేశారు. ఆమె ఆలోచించే ప్రతి పనికి డబ్బు ఎక్కువగా రావడం మొదలయింది. అవసరాలకు మించి డబ్బు విరాళంగా వస్తుంది. ఆ భవనంలో అనాథ బిడ్డలను ఉంచి, అక్కడ నుండే మందులు, ఆహారము పేదలకు పంచడానికి ఏర్పాట్లు చేయబడ్డాయి. ఉదయాన్నే పేదవారు నిర్మల్ శిశుభవన్ ముందు నిలబడి మందుల కొరకు, ఆహారం కొరకు ఎదురు చూస్తుండే వారు. నెలలు తక్కువ పిల్లలు, గర్భస్రావం విఫలమై బయట పడ్డ పిల్లలు, మాదకద్రవ్యాల ప్రభావంతో గర్భస్థ పిండాలు దెబ్బతిని పుట్టిన పిల్లలు చాలామంది బతికి బట్టకట్టలేరు. ఎన్నోసార్లు అలా మృత్యుముఖంలో ఉన్న పిల్లల్ని సిస్టర్స్ దగ్గరకు తీసుకువచ్చేవారు. ఎలాగు ఒక గంటలో కన్ను మూయబోయే పిల్లలపట్ల, అంత సమయమూ, ధనమూ వ్యం చేయడంవల్ల తమ సంస్థకేమైనా ప్రయోజనం ఉందా అని చాలాసార్లు

మదర్‌ను అడిగేవారు. వాళ్ళ శ్రమను మరింత ఉపయోగకర మైన వాటిల్లో పెట్టవచ్చు కదా అన్నప్పుడు మదర్ తెరీసా కోపంతో పిల్లలు క్షణాల్లో చనిపోతున్నాగాని, ఎవరూ పట్టించు కోకుండా నిరాదరణకు గురై చనిపోకూడదు. పసిపిల్లలు కూడా మానవ ఆదరాన్ని అర్ధం చేసుకుంటారు. అందుకనే చనిపోతూ కలకత్తాలో ప్రతి బిడ్డనీ మదర్ తెరీసా ఆదరిస్తారని అందరికీ తెలుసు. ఎవరికైనా బిడ్డలు అక్కర్లేకుంటే మదర్ తెరీసా దగ్గరకు పంపమని వాళ్ళను చనిపోనివ్వకూడదని చెప్పేవారు. మిషనరీస్ ఆఫ్ ఛారిటీ ఏ పిల్లలనైనా ఆదరిస్తారు. మదర్ తెరీసా దృష్టిలో ప్రతి శిశువూ విలువైన దేవుని సృష్టే.

శిశుభవన్‌లో చేరిన బిడ్డలవి ఎన్నో విషాదగాధలు. బాపి అనే పిల్లవాని విషాదగాధ గురించి తెలుసుకుందాం. ఆ బిడ్డ ఎన్నో సమస్యలతో పుట్టాడు. భార్యాభర్తలిద్దరూ ఆ బిడ్డను అనేక ఆస్పత్రులలో చూపించారు. ఆ తరువాత భర్త చనిపోవడంతో తల్లీ, పిల్లవాడు దిక్కులేని వారయ్యారు. డాక్టర్లు ఆ పిల్లవాడు బాగుపడడని చెప్పేవారు. కన్నతల్లి పిల్లవాడిని వదులుకోలేదు. అలాగని పనికి వెళ్ళేప్పుడు వెంట తీసుకెళ్ళ లేదు. ఆ పిల్లవాడికి వెన్నుపూస లోపం వలన ఏ మాత్రం కదలలేడు. చెవుడు, మూగ, కళ్ళు పెద్దగా ఉంటాయి. మనసులో వున్న దాని కళ్ళతోనే తెలియజేస్తాడు. సంతోషంగా ఉన్నప్పుడు కళ్ళు మిలమిల మెరుస్తాయి. విచారంగా వుంటే ముఖం ఎర్రబడు తుంది. చెక్కిళ్ళ మీద కన్నీళ్ళు కారతాయి. ఏదన్నా అడిగితే నోరు బాగా తెరిచి, అబ్బా అంటున్నట్టు నిట్టూరుస్తాడు. ఈ పిల్లవాడిని మదర్ తెరీసా ఆదరించి శిశుభవన్‌లో చేర్చుకు న్నారు. ఆ తల్లి బాధ తీరింది. చల్లని హస్తాల్లో ఆ బిడ్డ ఉంచ బడిందని తృప్తిగా వెళ్ళిపోయింది. తరువాత ఎప్పుడూ శిశుభవన్‌కు రాలేదంటే, చనిపోయిం దేమో. సిస్టర్లు ఆ పిల్లవానికి బాపి అని పేరు పెట్టారు. బాపి సైగలతో అతని భాషను సిస్టర్లు అర్ధం చేసుకుని కంటికి రెప్పలా చూసుకుంటూ ఉండేవారు. ఆ పిల్లవాడు కూర్చోవా లనుకుంటున్నా, పడుకోవాలనుకుంటున్నా, టాయిలెట్‌కి తీసుకెళ్ళండని అంటున్నా, చక్రాల కుర్చీలోకి తీసుకు వెళ్ళండని చెప్పాలనుకున్నా అతని సైగనుబట్టి అర్ధం చేసు కోవడం మొదలుపెట్టారు. అతడు ఉల్లాసంగా ఎప్పుడుంటాడో, ఎప్పుడు కళ్ళమ్మట నీళ్ళు తిరుగుతాయో వాళ్ళు గ్రహించ గలరు. తమ సంరక్షణలో ఉండే యితర పిల్లల్ని ఎంతలా వెయ్యికళ్ళతో చూసుకుంటారో, అంతలా బాపీని చూసుకో వడం వాళ్ళకు సహజం. బాపిది చక్కని ముఖం, నల్లని కనుబొమ్మలు. ప్రతి గంటకోసారి ద్రవాహారం ఇస్తారు. ఈ విధమైన సంరక్షణలో బాపి పదహారు సంవత్సరాల వయసు వరకు బ్రతికి చనిపోయాడు. ఇలాటి విషాదగాధలు ఎన్నో శిశుభవన్‌లో ఉంటాయి.

బాపివంటి బిడ్డ విషయం ఈ మధ్య పేపర్‌లో ప్రచురిం చారు. పుట్టినప్పటి నుండి ఏడుపే తెలియని శిశువుకు జన్మ నిచ్చిన తల్లిబాధను వ్రాశారు. ఆ బిడ్డ ఏడుపు, నవ్వు తెలియ నిది. ఏడు సంవత్సరాల వయసు వచ్చినా ఆకలే తెలియని చిన్నవారికి ఆకలి తీర్చి కంటికి రెప్పలా కాపాడటం ఆ తల్లికి ఎంత కష్టం. ఏడవ లేదు. మాట్లాడలేదు. మౌనంగా చూస్తూ ఉంటుంది. శరీరం పెరుగుతున్నా దేహం పై కండ పెరగటం లేదు. ఎముకలు తేలి వుంటుంది. అటువంటి ఆ పాపను కంటికి రెప్పలా కాపాడుకుంటూ వస్తుంది ఆమె తల్లి. హైదరాబాద్‌లోని లాలాపేట ప్రశాంత్ నగర్‌లో శ్రీనివాస్, రజిని అనే తల్లిదండ్రులకు తొలి సంతానంగా 2004లో జ్యోతి అనే ఈ పాప జన్మించింది. పుట్టినప్పటి నుండి ఆ కూతురు ఏడుపు అనేది ఎరుగదు. ఏడిపించడానికి వైద్యులు శత విధాల ప్రయత్నించినా ఫలితం రాలేదు. చిరునవ్వులు, ఏడుపులులేని ఆ బిడ్డకు వారు జ్యోతి అని నామకరణం చేశారు. ఆ పాప పేరుతోనే శ్రీనివాస్ ప్రశాంత్‌నగర్‌లో టిఫిన్ సెంటర్ నిర్వహిస్తున్నాడు. జ్యోతి ఆరోగ్య విషయంలో ఎందరో వైద్యులను కలిసినా లాభం లేకపోయిందని ఆ దంపతులు ఆవేదన వ్యక్తం చేస్తుంటారు. తన బిడ్డ జ్యోతి ఆరోగ్య పరిస్థితిని వైద్యులు ఛాలెంజ్‌గా తీసుకొని బాగుచేస్తే తమ శక్తి కొద్ది అప్పో సొప్పో చేసి డబ్బులు ఇస్తామన్నారు. తమ బిడ్డ విషయంలో ఏనాడూ విసుకు చెందలేదని, ఈ జ్యోతిని ఆరిపోకుండా చేస్తే వారి ఆనందానికి అవధులు ఉండవని అంతర్జాతీయస్థాయి వైద్యులతో వైద్యం చేయించాలని కోరుతున్నారు. ఈ తల్లిదండ్రులకున్న బిడ్డ లాంటి బాపిని మదర్ తెరీసా పదహారు సంవత్సరాల వయసు వరకు పెంచిందంటే ఎంత ఆదరణ చూపించారో గదా!

**(సశేషం)**

# దేవుడు - సిరి

21

లూకా సువార్త 21వ అధ్యాయములో ఓ బీద విధవరాలు తన దగ్గర ఉన్న రెండు కాసులు చందా పెట్టెలో ఎందుకు వేసింది? రెండు కాసులు అంటే ఏదో పనికి రాని పైసలు కాదు. వాటితో ఆమె ఒక పూట భోజనము చెయ్యవచ్చు.

నా చిన్నతనంలో 1948లో తుని ప్రక్కన భీమవరం కోటలో ఉన్నప్పుడు ఒక పైసాకి ఇప్పుడు ఒక రూపాయికి ఇచ్చే బోండా ఒకటి ఇచ్చేవారు. అంటే అరవై సంవత్సరాల క్రితం ఒక కాసు ఇప్పుడు ఒక రూపాయి. మరి 2000 సంవత్సరముల క్రితం ఒక కాసు ఎంత? ఆమె కానుకల పెట్టెలో వేసిన రెండు కాసులు చాలా విలువైనవే. అయితే ఆమె దగ్గర ఉన్నది అదే, ఆమె తన దగ్గర ఉన్నదంతా దేవునికి ఎందుకు ఇచ్చింది? దేవుని గుడిలో పాస్టరుగారి (యాజకుని) పోషణ కొరకా? ఆమె ఆ డబ్బులు మరి దేనికైనా వాడుకోవచ్చు. కానీ ఆమె తన దగ్గర ఉన్నది అంతా దేవునికి ఇవ్వాలనుకున్నది. ఆమె దగ్గర ఇంకా డబ్బులు ఉన్నా అవి కూడా ఆ రోజు ఆ కానుక పెట్టెలో వేసి ఉండేది.

అలా డబ్బులు కానుకల పెట్టెలో వేస్తే దేవుడు తనకు ఇంకా ఇస్తాడని ఆమె వెయ్యలేదు. దేవునికి కానుక ఇవ్వటం ఆమె అలవాటు. అలా ఇవ్వటంలో ఉన్న ఆనందం ఆమెకు తెలుసు. ఇంతకుముందు ఆమె చాలాసార్లు తన దగ్గర ఉన్నదంతా కానుకల పెట్టెలో వేసింది. ఇప్పుడు కూడా వేసింది. దేవుడు తనకు మళ్ళీ ఇవ్వాలని తండ్రికి షరతు పెట్టలేదు. ఇవ్వటం ఆమె అలవాటు. ఇతరులకు ఇచ్చి తాను సంతోషపడటంలో ఎంత ఆనందం ఉందో ఆమెకు తెలుసు.

పూర్వం వ్యక్తుల ద్వారా బ్యాంకులు నడుపబడుచుండేవి. ఒక పాస్టరుగారు ఒక బ్యాంకు యజమాని దగ్గరకు బయలుదేరాడు. ఆ బ్యాంకు దివాలా తీసుంది. ప్రార్ధన చేసి వస్తానని బయలుదేరాడు. బ్యాంకు యజమాని దగ్గర ప్రార్ధన చేసిన తర్వాత అతను వెయ్యిరూపాయల చెక్కు పాస్టరుకు ఇచ్చాడు. కానీ పాస్టరు "అయ్యా! మీరు ఇబ్బందులలో ఉన్నారు. బ్యాంకు మూతపడింది, వద్దండి" అన్నాడు. ఆ యజమాని "ఔను కదా! మా బ్యాంకు మూసి వేస్తున్నాము" అని ఆ పాస్టరు చేతిలోని చెక్కును తీసుకొని పదివేల రూపాయలకు మరియొక చెక్ వ్రాసి ఇచ్చాడు. "ఔను, మీకు ఇచ్చే ఆఖరి చెక్ ఇదే కదా!" అన్నాడు. ఇవ్వగలిగిన స్థితిలో దేవునికి ఇవ్వగలిగినంత ఇవ్వటం దేవుడు బీదవాడని కాదు, ఆ పాస్టరుని పోషించ లేడని కాదు. తను దేవుని పేరిట ఇచ్చి తన హృదయానికి నెమ్మది పొందటం.

మనం దేవుని పేరిట ఇచ్చే ప్రతిపైసా మరో వెయ్యి పైసలను తెస్తుంది అని నమ్మిన వారెవరు? దేవుడు నమ్మక మైన వాడు కదా! పాస్టరు ముఖం చూసి చందా ఇవ్వకూడదు. పాస్టరు ముఖం మనం చూసినా, చూడక పోయినా ప్రభువు చూస్తున్నాడు. అలా దేవుని విశ్వసించకుండా చేసే సేవ సేవకాదు. పనిచ్చెయటం వరకే సువార్తికుని బాధ్యత అని సేవచేసే వారు అనుకోవాలి. నేను బీద సేవకుడను అని ఎన్నడు చెప్పకూడదు.

ఉదయాన్నే నిద్ర లేచిన కాకి కొరకు ఈ భూమి మీద ఆహారం సిద్ధపరచి ఉంచిన దేవుడు తన సేవకునికి సిద్ధపరచలేడా? (ఆ సువార్తికుడు యధార్ధపరుడు కానందు వలన బీదసేవకుడు అయ్యాడు.)

మన ఇంటికి వచ్చే క్రైస్తవ ఆధ్యాత్మిక పత్రికలకు చందా పంపించని వారందరూ బీదలే కదా! దేవునికి ఇవ్వని దేవుని డబ్బు మందులషాపుకు వెళ్తుంది. అప్పుడు అది కల్తీమందు అయినా, అసలుకి పదింతలు అన్యాయంగా షాపతను అమ్మినా ఆలోచించము. కానీ ఈ మందుల కొరకు ఎందుకు డబ్బు ఖర్చు చెయ్యవలసివచ్చిందో ఆలోచించము.

సైన్స్

# డి.యన్. ఎ

ప్రపంచంలో కొన్ని వందలకోట్లమంది ప్రజలు ఉన్నా ఒకరు ఉన్నట్టు మరొకరు ఉండరు. ఒక మనిషి యొక్క ఎత్తు, బరువు, రంగు, ఇలా ప్రతీ విషయం నిర్ణయించేది డి.యన్.ఎ అంటే డీఆక్సీ రైబో న్యూక్లీ యాసిడ్. మన శరీరంలో ఎంత గొప్ప వ్యవస్థ నడుస్తుందో తెలిస్తే ఆశ్చర్యపోక తప్పదు. ప్రతి మనిషి జీవితం ఒకేలా మొదలవుతుంది తల్లి, తండ్రి నుండి వచ్చిన రెండు కణాలు కలిసి ఒక కణంగా మారుతుంది. తర్వాత ఈ కణం రెండుగా, రెండు నాలుగుగా అలా 10,000,000,000,000 అయ్యేవరకు ఈ విభజన జరుగుతుంది. ఇన్ని కోట్ల కణాలు కలిసి ఒక మనిషి ఆకారంలో ఏలా మారాలో ఏ కణాలు కళ్ళుగా, ఏ కణాలు చేతులుగా, ఏ కణాలు మెదడుగా మారాలి అనే ఇన్‌స్ట్రక్షన్స్ అన్నీ జీన్సు రూపంలో డి.యన్.ఎలో ఉంటాయి. డి.యన్.ఎ. ఒక లైబ్రరీ అయితే జీన్సు అందులోని పుస్తకాలు. ఇలా మన డి.యన్.ఎ సుమారుగా 20,000–40,000 జీన్సును కలిగి ఉంటుంది. ఏ జీవికి సంబంధించిన డి.యన్.ఎలో దాని శరీర నిర్మాణానికి సంబంధించిన సమాచారం ఉంటుంది. ఒక కణంలో డి.యన్.ఎని బయటకు తీసి విడదీస్తే అది 2 మీటర్లు పొడవు ఉంటుంది. మన కంటికి కనిపించనంత చిన్న కణంలో 2మీటర్ల పొడవైన డి.యన్.ఎ ఉందంటే ఎంత అద్భుతమైన నిర్మాణమో అర్థంచేసుకోవచ్చు. మన శరీరంలో ఉన్న 10,000,000,000,000 కణాలలో ఉన్న డి.యన్.ఎ మొత్తాన్ని విడదీసి ఒకదాని చివర మరొకటి పెడితే అది భూమి నుండి ప్లూటోకి ఉన్న దూరానికి రెండింతల పొడవు ఉంటుంది.

***నీవు నన్ను కలుగజేసిన విధము చూడగా భయమును ఆశ్చర్యమును నాకు పుట్టుచున్నవి. అందునుబట్టి నేను నీకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాను నీ కార్యములు ఆశ్చర్యములు.*** *కీర్తనలు 139:14*

సూర్యుడు నుండి వచ్చే యూవీ కిరణాలు వలన, మత్తు పదార్థాలు తీసుకోవడం, పొగ త్రాగడం వలన ఈ డి.యన్.ఎ పాడవుతుంది. రోజుకి సుమారు 10,00,000 సార్లు డి.యన్.ఎ డామేజవుతుంది. అయితే మన శరీరంలో ఉన్న సెల్ఫ్ రిపేర్ మెకానిజం నిరంతరం చెడిపోయిన డి.యన్.ఎ.ని తిరిగి రిపేర్ చేస్తుంది. 1990లో అమెరికా ప్రభుత్వం డి.యన్.ఎ గురించి తెలుసుకోడానికి హ్యూమన్ జీనో ప్రాజెక్ట్ మొదలుపెట్టారు. కొన్ని వందలమంది శాస్త్రవేత్తలు కలిసి కష్టపడి మనిషి కణంలో ఉన్న డి.యన్.ఎ గురించి తెలుసుకోవడానికి 3 బిలియన్ల డాలర్లు అంటే 20,000 కోట్లు పైనే ఖర్చు పెట్టారు. సుమారు 13 సంILలు సమయం పట్టింది. మనం వాడుతున్న సీడీలు, మెమెరీకార్డులలో డేటా కొన్ని సంILల వరకే ఉంటుంది. కానీ డి.యన్.ఎలో సేవ్ చేసిన డేటా కొన్ని వందల వేల సంవత్సరాలవరకు భద్రంగా ఉంటుంది. ఇప్పుడు మనం డేటాని సేవ్ సేయటానికి పెద్ద పెద్ద సర్వర్లు ఉపయోగిస్తున్నాం. కానీ డి.యన్.ఎలో స్టోర్ చేసే టెక్నాలజీ అందుబాటులోకి వస్తే, ఈ ప్రపంచం మొత్తం సమాచారాన్ని ఒక షూ బాక్సు అంతా సైజులో స్టోర్ చేయవచ్చు.

సర్వజ్ఞానియైన దేవుని చేతి పనియైన మనం, మనలని గురించి అంటే దేవుని చేతి పని గురించి ఒక్క క్షణం ఆలోచించినా ప్రతి మనిషి పట్ల దేవునికి ఉన్న శ్రద్ధ , దేవుని ప్రేమ, ఔన్నత్యం ఎటువంటివో అర్థమౌతాయి.

***"ఆయన అదృశ్యలక్షణములు, అనగా ఆయన నిత్యశక్తియు దేవత్వమును, జగదుత్పత్తి మొదలుకొని సృష్టింపబడిన వస్తువులను ఆలోచించుటవలన తేటపడుచున్నవి"*** *రోమా. 1:20*

దేవుని జ్ఞానం ముందు మన అధునాతన శాస్త్రపరిజ్ఞానం ఏ విధంగా కూడ సరి తూగనిది. అటువంటి జ్ఞానసంపన్నుడు ప్రేమా స్వరూపియై మన కొరకు ఎదురుచూస్తూ ఉంటే ఆయన ఔన్నత్యాన్ని గుర్తించకపోవడం బహు విచారకరం. ఇప్పటికైనా నిజ దేవున్ని గుర్తించి, ఆయనను ఆరాధిద్దాం

సాక్ష్యము

# సృష్టికర్తయైన దేవుడు

శ్రీమతి. రాశిగోయెల్

నా సాక్ష్యాన్ని పంచుకునే అవకాశమిచ్చిన ఆ దేవ దేవునికి నా కృతజ్ఞతలు చెల్లిస్తున్నాను. మా నివాసం ఢిల్లీలో. నేను హిందూ సంస్కృతిలో నుండి వచ్చానని నా పేరు రాశిని బట్టి తెలుస్తూనే ఉంది. మా నాన్న గారు బిల్లీ గ్రెహంగారి ఉజ్జీవ సభలలో ప్రసంగాల ద్వారా రక్షణాను భవాన్ని పొందారు. హిందూ సాంప్రదాయాల నుండి దూరమయ్యాను. ఒక క్రైస్తవ కుటుంబంలో జన్మించానని ఎంతగానో అదృష్టవంతురాలనని సంతోషిస్తాను.

మా తాతగారు నానమ్మగారు ఎక్కువ కాలం మాతో ఉండేవారు. వారు ఆచరించే హిందూ సాంప్రదాయ పూజలు, పునస్కారాలు పండుగలు, హిందూ దేవత విగ్రహారాధన ఒక ప్రక్క జరుగుతూ ఉండేది. మేము మాత్రం క్రైస్తవ ఆచారాలు నిష్టగా అతి భక్తితో క్రీస్తును సేవించేవారము.

బాల్యంలో దేవుడన్నా, మతమన్నా గందరగోళంగా, కంగారుపడేలా ఉండేది. అయోమయంలో పడేదానను ఎందుకనగా చిన్ననాటి నుండి మా తలిదండ్రులు, తాత మామ్మ, బంధువులంతా ఆత్మీయతలో ఆధ్యాత్మికంగా భక్తిలో మెలిగేవారు. యిప్పుడైతే దారులు పూర్తిగా విభిన్నాల య్యాయి. తలిదండ్రులను గౌరవించాలని మా నాన్న గారు ప్రభోదించారు. అయితే మతము మాట కొస్తే మా నాన్న వాళ్ళ నాన్నగార్ని (మా తాత) ధిక్కరించి క్రైస్తవునిగా ధైర్యంగా సేవిస్తున్నారు.

ఈ భావన నన్ను మరింత గాబరాకి గురుచేసేది. అచంచల విశ్వాసంలో దీక్షతో మా నాన్న అమ్మగారి విశ్వా సం, దేవుని యెడల వారికున్న సత్సంబంధాలు చెక్కుచెదరేవి కాదు. మా కుటుంబానికి అదే పరమ రక్షగా ఉండింది.

17 మా తాత నానమ్మ మరణించిన తర్వాత ఆధ్యాత్మికతను అనుసరించడములో మా అమ్మానాన్న మరింత నిష్టతో ధైర్యంతో యేసుక్రీస్తును వెంబడించారు. యీ క్రొత్త విశ్వాసం నమ్మిక చూచి మా బంధువులందరకి మేమంటే అయిష్టత కల్గింది. దాని ఫలితంగా అంతా మాకు దూరమయ్యారు. మా తలిదండ్రులు ధృడనిశ్చయత కల్గియున్నారు.

యెహోషువా 24:15, యెహోషువా చెప్పినట్లే నేనును నా యింటివారును యెహోవాను సేవించెదము.

ఈ సత్యాన్ని నేను జీర్ణించుకోవాలంటే చాలా యిబ్బందిగా ఉండేది. ఏమనగా నా తలిదండ్రులు మాకు ప్రియమైన బంధువులందరికి ఎలా దూరమయ్యారు? అంతటి విశ్వాసం వారికెలా కల్గింది? యీ రీతిగా ఆలోచిస్తే ఒక భావంతోచింది. నాన్న అమ్మ నమ్మిన క్రీస్తులో ఎదో ప్రత్యేకత ఉండి తీరాలి. అందుకే ఆ క్రీస్తును ఎంతగానో ఆరాధిస్తూ ప్రేమిస్తున్నారు అనే భావన కల్గింది.

ఆ యేసు క్రీస్తు యందలి ప్రేమ నా ఆత్మను ఆత్మీయంగా మండించి, నా హృదయంలో దేవుని గూర్చి నా రక్షణ అవగాహన గూర్చి విత్తనము నాటింది.

యీ విధంగా నా యవ్వన ప్రాయంలో 16 సంవత్సరాల వయస్సులో యేసు క్రీస్తుతో సత్సంబంధాలు కల్గాయి. రోజూ మా యింట్లో క్రైస్తవ వాక్య పరిచర్య ద్వారా దైవ వాక్య జ్ఞానము కల్గింది. దానితోపాటు భక్తసింగ్‌గారి మందిరం రూర్కీలో ఉంది. దానికి మేమంతా ఆదివారాలు ఆరాధనకు వెళ్ళే వాళ్ళము. నాకు తెలుగురాదు. హిందీలోనే మాటలు, వాక్య పరిచర్య జరుగుతుంది. యీ అనుభవాలన్నీ నేను ఒక పాపినని, నాకు స్వయంగా రక్షకుడు కావాలి. నాకు రక్షణ కావాలని నేర్పించాయి. కీర్తనలు 51:5, పాపములోనే నా తల్లి నన్ను గర్భం ధరించింది.

నా స్వంత క్రియలు నన్ను పరలోక వారసత్వానికి అర్హురాలిగా చేయలేవు. నా పాపములకు పరిహారముగా ఆ క్రీస్తు యేసు సిలువలో కార్చిన అముల్య రక్తము ద్వారానే నాకు రక్షణ అని గ్రహించాను. క్రైస్తవత్వంలో నన్ను ఆకర్షించిన గొప్ప సత్యమేదనగా నన్ను పరలోకంలో

నిత్యజీవితానికి యోగ్యురాలనుగా చేసి, పాపక్షమాపణ ద్వారా రక్షణనిచ్చి మరణం తర్వాత నిత్య జీవమిచ్చేది క్రీస్తు అని ధృఢనిశ్చయత కల్గింది. ఈ అనుభవాలన్నీ కేవలము ఉచితమే. ఏ లింకులు లేవు, కండిషన్లు లేవు. ఏ యాజకుడిని యాచించే పనిలేదు. ఏ బలులు అర్పించనవసరం లేదు. కేవలం ఉచితంగా రక్షణ పొందగలమని నమ్మాను.

నిజరక్షకుని గూర్చి, రక్షణ గూర్చి తెలిసికోగల జ్ఞానము కల్గినందుకు నాకు కనువిప్పు కల్గినందుకు దేవుని స్తుతిస్తున్నాను. నీ సన్నిధిని సంపూర్ణ సంతోషము గలదు. నీకు కుడి చేతిలో నిత్యము సుఖములు కలవు. ఆ యేసు క్రీస్తు విడవలేదు, ఎడబాయలేదు. నా జీవితంలో ప్రతి చిన్న విషయానికి కూడా కలుగజేసికొని స్వరక్షకునిగా ఉన్నారు. మార్పులేని నమ్మకస్తునిగా ఎడతెగక నాకు సన్నిహితునిగా స్నేహితునిగా ఉండి నడిపిస్తున్నారు. అనేకసార్లు క్రీస్తుకు దూరస్తురాల్నిగా ఉన్నప్పటికీ ఆయనను బాధించినప్పటికీ ఆ ప్రభువు నమ్మదగిన దేవుడు. నా జీవితంలో అతి ప్రశస్తమైన ప్రాముఖ్యమైన స్నేహితునిగా ఉన్నారు. అందుకై ఆయన ప్రేమకై ఎంతో ఋణపడియున్నాను ఆశ్చర్యపడుతూ ఉంటానుకూడ.

శాశ్వతమైన ఐశ్వర్యంతో నన్ను ఆశీర్వదిస్తున్నారు. దానికై స్తుతించి ఆరాధిస్తాను. ఆ దేవుడు నా కొరకు మంచి భక్తిగల భర్తను కుటుంబాన్నిచ్చి ఆశీర్వదించారు. నా మామగారు దైవజనులు, అత్తగారు సాధ్వి. తల్లికంటె ఎక్కువగా ప్రేమిస్తారు. నాకిప్పుడు యిద్దరు అమ్మాయిలు. నా భర్త ఫిలిప్పుగారు ఉన్నత విద్యగలవారు. అమెరికాలో ఉద్యోగం. ఫిలడెల్ఫియాలో నివాసం.

యోహాను 10:10, యేసు నేను సమృద్ధిగా జీవాన్నిచ్చే దేవుడనని తన పిల్లలకిచ్చిన వాగ్దానాన్ని నా పట్ల నెరవేర్చి ఆశీర్వదించారు. దేవుని వాక్యం, ప్రార్థన ద్వారా అంతులేని దైవిక శక్తిని ఏ సమయంలోనైనా ప్రార్థించి, దేవుని ఆధ్యాత్మిక జ్ఞానాన్ని నడిపింపును అనుభవించే అవకాశమున్నదని ధృడంగా భావిస్తున్నాను.

నా యేసు క్రీస్తు నాకు అన్ని సమయాల్లో ఆప్తునిగా నున్నాడు. విచార సమయాల్లో ఆదరణ కర్తగా ఉన్నందుకు కృతజ్ఞతకల్గి ఉంటాను. బలహీన స్థితిలో శక్తినిచ్చువాడు గందరగోళ పరిస్థితులలో అశాంతితో అలమటించే వేళలో శాంతినిచ్చేవాడు. నిరీక్షణ లేని సమయాల్లో నిరీక్షణ నిచ్చి విజేతగా నిల్పేవాడు యేసే. రోమా 8:31, యివన్నీ ఎందుకు? యేసు క్రీస్తు మన పక్షంగా ఉంటే మనకు విరోధి ఎవరు? జెకర్యా 2:8 నన్ను, నా ఆత్మను కాపాడువాడు యేసే, వాక్యంలో వాగ్దానమిచ్చినట్లు కనుపాపగా కాపాడువాడు యేసే.

కీర్తనలు 37:4, యెహోవాను బట్టి సంతోషించుము, ఆయన నీ హృదయవాంఛలను తీర్చును.

ఇహలోక జీవితంలోనేకాక పరమపురిలో నిత్యత్వము వరకు నన్ను నడిపించే క్రీస్తుకు నా జీవితాన్ని అంకితం చేయడం గొప్ప భాగ్యంగా, గొప్ప ఆశీర్వాదంగా భావిస్తున్నాను.

యేసు నన్ను సంధించిన తరుణం నా జీవితంలో చాలా ఉత్తమమైన ఓ ఘటన. చదువరీ, నీవు యీ అనుభవం యిప్పటి వరకు పొందనిచో, వాస్తవంలో యేసు క్రీస్తును కనుగొని, ఆయనయందు సంపూర్ణ నమ్మిక కల్గియుండుటకు ప్రాముఖ్యమైన మెట్టును స్వయంగా విశ్వాసంతో తీసికొని సాగిపోవలసినదిగా మిమ్ములను కోరుకుంటున్నాను. నీ జీవితాన్ని రూపాంతర అనుభవంలోకి మార్చగలరు. నీ హృదయాంతరంగంలో నీ హృదయ వాంఛలను ఆయన మాత్రమే తీర్చగల శక్తిమంతుడు.

యోహాను 14:6, యేసు నేనే మార్గం, సత్యం జీవం అని చెప్పారు. మార్కు 8:36, ఒకడు లోకమంతా సంపాదించుకొని తన ప్రాణాన్ని పోగొట్టుకుంటే అతనికేమి ప్రయోజనము? దేవుని మహిమ కొరకు అంతము వరకు విశ్వాసం కాపాడుకొనేలా నా కోసం దయతో ప్రార్థించండి. యేసు క్రీస్తు ప్రార్థనలన్నీ విని జావాబిచ్చు గొప్ప దేవుడు, హల్లెలూయా!

ఇండియా ఎవాంజలిస్టిక్ అండ్ రిలీఫ్ ఫెలోషిప్ వారిచే

# ప్రత్యేక బైబిల్ శిక్షణా తరగతులు

## SPECIAL BIBLE TRAINING CLASSES

**(INTERDENOMINATIONAL)**

**తేదిలు : 2019 నవంబరు 4,5,6,7,8**

**స్థలము: ప్రభువు సంఘము, క్లాపేట, 6వ లైను, ఒంగోలు**

**బోధకులు :**

**రెవ. డా॥ కె. జోసఫ్**

ప్రెసిడెంట్, ఐ.ఇ.ఆర్.యఫ్.

**రెవ. కె. సామ్రాట్**

డైరెక్టర్, ఐ.ఇ.ఆర్.యఫ్.

**స్వదేశీయులు, విదేశీయులు - ముఖ్యమైన విషయాలను బోధిస్తారు**

**400 మంది పాస్టర్లకు మాత్రమే పరిమితం**

**సంఘకాపరులు, సువార్తికులకు మరియు స్త్రీలకు ఆహ్వానము**

- దూరప్రాంతముల నుండి వచ్చు వారికిఉచిత భోజన వసతి,
- రాను పోను బస్సు చార్జీలు 100/- మాత్రమే ఇవ్వబడును.
- కుల, మత, సంఘ, సంస్థ బేధాలు లేకుండా అందరికీ ఆహ్వానము.

**అన్ని క్లాసులు హాజరైన వారికి ప్రత్యేక బహుమతి కలదు.**

**త్వరపడి మీ పేరు నమోదు చేసుకోండి**

**రిజిస్టరు చేసుకొనుటకు చివరి తేది 31-10-2019**

వివరములకు :

**బ్రదర్ కె. సామ్రాట్,** కన్వీనర్ & ఆర్గనైజర్

పోస్ట్‌బాక్స్ నెం. 28, క్లాపేట, 6వలైను, కృపాదానంవీధి, ఒంగోలు-523001

ఫోన్:9542417771, 9704255416

# బైబిలు కథలు - ఎలీషా

పిల్లలూ!ఎలా ఉన్నారు? హోమ్ వర్క్‌తో బిజీగా ఉన్నా కొంత సమాయాన్ని, ప్రార్ధించుటకు, బైబిల్ చదువుటకు వెచ్చించడం మర్చిపోకండి. దేవుని జ్ఞానాన్ని తెలుసుకోండి. మరి ఈ రోజు కథలోకి వెళ్దామా.

గత నెలలో ఎలీషా గురించి కొంత తెలుసుకున్నాం కదా! ఎలీషా ప్రవక్త గురించి ఇంకొన్ని ఆసక్తికరమైన విషయాలు ఈ సంచికలో తెలుసుకుందాం.

ఎలీషా ప్రవక్త అనేకమైన అద్భుతకార్యాలు చేశాడు రుచి సరిలేని నీళ్ళను మంచిగా మార్చాడు, తన శిష్యుని గొడ్డలి నదిలో పడిపోగా గొడ్డలిని నీటిపై తేలేలా చేశాడు శిష్యులు పిచ్చి ద్రాక్ష చెట్టు తీగలను కూరలో వేసి కూరలో విషముం దని చెప్పగా ఎలీషా పిండి కలిపి విషాన్ని తీసేశాడు. శిష్యుని భార్య అప్పులలో ఉంటే ఉన్న కొంచెం నూనెతోనే ఎన్నో పాత్రలు నిండుతాయి ఆ వచ్చిన నూనెను అమ్మి బ్రతకమన్నాడు. తనకు ఆతిథ్యమిచ్చిన షునేము పట్టణంలోని ఘనురాలు కొడుకు చనిపోతే బ్రతికించాడు. ఇరవై రొట్టెలు నూరు మందికి పంచవలసి రాగా శిష్యులు, ఇరవై రొట్టెలు వందమందికి ఎలా సరిపోతాయి అని అనుమానం వ్యక్తం చేసినప్పుడు, ఎలీషా వంద మంది తినగా మిగులుతాయి అని చెప్పి పంచమన్నాడు. ఎలీషా చెప్పిన ప్రకారం, ఆ ఇరవై రొట్టెలు శిష్యులందరూ తినినప్పటికి ఇంకా మిగిలి పోయాయి. ఇలా ఎలీషా ప్రవక్త ఎన్నో అద్భుతాలు చేశాడు.




షోమ్రోను ఇశ్రాయేలీయుల ముఖ్య పట్టణం . బేతేలు, కొండపై ఉన్న పట్టణం. బేతేలుకు వెళ్ళాలంటే కొండ ఎక్కి వెళ్ళాలి. ఒకసారి ఎలీషా షోమ్రోను నుండి బేతేలుకు ఎక్కి వెళ్తూ ఉండగా దారిలో కొంతమంది అల్లరి బాలురు ఎలీషా ప్రవక్తను చూసి బోడివాడా ఎక్కిపొమ్ము , బోడివాడా ఎక్కిపొమ్ము అని ఎగతాళి చేశారు. ఎలీషాకు కోపం వచ్చి యెహోవా నామమును బట్టి శపించాడు. అప్పుడు రెండు ఆడు ఎలుగుబంట్లు అడవిలోనుండి వచ్చి- వారిలో 42 మంది పిల్లలు అక్కడికక్కడే చనిపోయారు.

చూశారా పిల్లలూ ఎలీషా ప్రవక్తను ఎక్కిరించిన బాలుర సంగతి ఏమైందో? ఎలుగుబంట్లు చేత చంపబడ్డారు అంతటి శిక్షకు కారణమైంది ఏమిటి? వాళ్ళు ఎక్కిరించే గుణం. కాబట్టి పెద్దవారిని, తోటి వారిని ఎవరినైనా సరే వారికున్న లోపాన్ని బట్టి మనం ఎక్కిరించకూడదు. ఎక్కిరించే హృదయం దేవునికి ఇష్టమైనది కాదు. పెద్దలను పాస్టర్లను, తల్లిదండ్రులను, వయస్సులో మనకంటే పెద్దవారినందరిని గౌరవించాలి. మనతోటి వారితో స్నేహంగా మెలగాలి. మన కంటే చిన్నవారిని ప్రేమించాలి.

ఎలీషా కాలంలో సిరియా సైన్యాధిపతియైన నయమాను అను ఒకడుండెను. దేవుడు నయమాను ద్వారా సిరియా రాజుకు అన్నిచోట్లను విజయము కలుగజేసెను. అయితే నయమాను కుష్ఠరోగి. నయమాను ఇంట్లో పనికత్తెగా ఉన్న ఇశ్రాయేలీయుల చిన్నది, నయమాను కుష్ఠ రోగమును ఇశ్రాయేలీయుల ప్రవక్త బాగు చేయగలడని నయమాను భార్యతో చెప్పింది. నయమాను సిరియా రాజుతో ఒక

సిఫారసు (రికమెండేషన్) ఉత్తరాన్ని వ్రాయించుకొని ఇశ్రాయేలు రాజు దగ్గరకు వచ్చాడు. రాజు దగ్గరనుండి ఎలీషా యొద్దకు నయమాను పంపబడ్డాడు.

నయమాను ఎలీషా ఇంటి దగ్గరకు వచ్చినపుడు, యొర్దాను నదిలో ఏడుమార్లు మునిగితే నీ శరీరం బాగవుతుంది అని నయమానుతో చెప్పమని ఎలీషా ఒక పరిచారకున్ని పంపుతాడు. అది విని నయమాను – "ఎలీషా వచ్చి రోగంగా ఉన్న శరీరం పై చేయి పెట్టి ప్రార్థించి రోగాన్ని నయం చేస్తాడు అనుకున్నాను. కానీ ఎలీషా ప్రవక్త యొర్దానులో మునగ మంటున్నాడు. యొర్దాను కంటే శ్రేష్ఠమైన నదులు సిరియాలో చాలా ఉన్నాయి కదా?" అని కోపం తెచ్చుకు న్నాడు. అయితే నయమాను దాసుడు, "స్నానం చేసి శుద్ధుడవు కమ్ము అను మాటలో తప్పేముంది? ఇంతకంటే ఏదైనా ఘనమైన పని చెప్తే చేస్తారు కదా" అన్నాడు. అప్పుడు నయమాను సరే ప్రవక్త చెప్పినట్లు చేయడానికి నిశ్చయించు కొని యొర్దాను కు వెళ్ళి, యొర్దానులో 7మార్లు మునిగి లేవగా అతని దేహం పసిపిల్లల దేహం వలె మారిపోయింది. నయమాను కుష్ఠు పోవడంతో చెప్పలేనంత సంతోషం కల్గింది. నయమానుకు ఎలీషా ప్రవక్త మీద ఉన్న కోపం పోయింది. నేను గొప్ప వాడిని, సిరియా దేశ అధ్యక్షుడిని అనే అహం పోయింది. వెంటనే ఎలీషా దగ్గరకు వచ్చి యెహోవా దేవుడు తప్ప ఇక ఏ దేవుడు లేడని తెలుసు కున్నాను. ఇకపై యెహోవా దేవున్నే ఆరాధిస్తాను ఆయనకే బలులు అర్పిస్తాను అన్నాడు. నాకు చేసిన మేలుకై నా నుండి బహుమానం తీసుకొమ్మని ఎలీషాతో అన్నాడు. అయితే ఎలీషా ఏమి వద్దని చెప్పి పంపివేశాడు. కానీ ఎలీషా శిష్యుడైన గేహజీ నయమాను రథం వెనుక పరిగెత్తి తన యజమానుడైన ఎలీషా, రెండు దుస్తులును రెండు మణుగుల వెండి తెమ్మన్నాడు అని అబద్ధం చెప్పాడు. నయమాను తన పనివాళ్ళ చేత గేహజీ అడిగి నవి పంపించాడు. గేహజీ మరల వచ్చి ఎలీషా దగ్గర నిలబడ్డాడు. ఎక్కడి నుండి వచ్చావు గేహజీ? అని అడిగాడు ఎలీషా. నేనక్కడికి వెళ్ళలేదు ఇక్కడనే ఉన్నాను అని ఎలీషాతో అబద్ధం చెప్పాడు. నయమాను రథం దిగి నిన్ను కలుసు కున్నప్పుడు నా మనసు నీతో కూడ రాలేదా? వస్త్రములు, డబ్బులు సంపాదించుకోడానికి ఇది సమయ మా? కాబట్టి నయమానుకు కలిగిన కుష్ఠు రోగము నీకు, నీ సంతంతికి ఎల్లప్పుడు ఉంటుంది అన్నాడు. గేహజీ కుష్ఠు గలవాడై ఎలీషా దగ్గర నుండి వెళ్ళిపోయాడు.

పిల్లలూ! ఈ కథ ద్వారా మీరు చాలా విషయాలు తెలుసుకోవాలి.

1. నయమాను ఇంట్లో ఉన్న పని పిల్ల దేవుని సువార్తను ప్రకటించింది. బానిసగా కష్టాల్లో ఉన్నప్పటికి దేవుని గురించి నయమాను భార్యకు చెప్పింది. మనం కూడ ఇశ్రాయేలు చిన్నదానివలె దేవుని సువార్తను ప్రకటించాలి. అది మన బాధ్యత.

2. నయమాను వినిన దేవుని సువార్తనుబట్టి, ఎలీషా చెప్పిన మాట ప్రకారం చేయడాన్నిబట్టి తనకున్న అతి భయంకరమైన కుష్ఠురోగాన్ని పోగొట్టుకొని సంతోషాన్ని పొందుకున్నాడు. మనం కూడ నయమానువలె దేవునికి, దేవుని సేవకులకు లోబడి జీవించాలి. లోబడి జీవించటం అంటే వారు చెప్పిన మాట ప్రకారం జీవించటం. అప్పుడే మన జీవితాలలో నిజమైన సంతోషం ఉంటుంది.

3. గేహజీ ఎలీషా ప్రవక్తతో ఉన్నప్పటికి అతను హృద యంలో డబ్బును, వెండి బంగారాలను, బట్టలను ఆశిం చాడు. అతని హృదయం దేవుని గురించిన విషయాలతో కాక ఈలోకంలో దొరికే వాటి మీద ఉంది. ఫలితంగా అతనికి అతని సంతతి వారందరికి కుష్ఠు వచ్చింది. దేవుని పిల్లలైన మీ హృదయం దేనిని కోరుకుంటుంది? కార్టున్ నెట్‌వర్క్ లో వచ్చే టి.వి ప్రోగ్రాములతోను, సినిమాలు, అల్లరితో కూడిన ఆటపాటలతోను నిండి ఉన్నదా? ఒకవేళ అలాంటి విషయాలతో నిండి ఉన్నట్లయితే ఏదో ఒకరోజు గేహజీవలె శాపాన్ని పొందుకొని బాధపడవలసి ఉంటుంది.

ఈ సంచికలో ఎలీషా గురించి చాలా విషయాలు తెలుసుకున్నాం కదా! వచ్చే వారం మరో బైబిల్ కథ ద్వారా కలుసుకుందాం.

ఆధునిక దృక్పథం

క్రొత్త కోణాలు

# 7. ధన్యతలు : సాత్వీకం - భూస్వాస్థ్యం

## Beatitudes

**"సాత్వికులు ధన్యులు; వారు భూలోకమును స్వతంత్రించుకొందురు" – మత్త. 5:5**

"Blessed *are* the meek; for they shall inherit the earth"_ KJV.

**భూలోక మానవ చరిత్ర యావత్తులో బలవంతులే కామందులు (The Mighty are the Masters) ఒక సర్వసత్యం. బలం – కండబలం, దండబలం, ఖడ్గబలం, పరాక్రమంలతో ముడిబడిందేగాని, మెతకదనం సాధుగుణాలతో ఎవ్వరూ భూస్వాస్థ్యాన్ని పొత్తుపెట్టరు. అయితే, సాత్వీకులు ధన్యులు, వారు భూలోకానికి వారసులౌతారనేది సర్వసమంజస ఆలోచన కానేరదు. మఱి క్రీస్తు దీన్ని క్రొత్తకోణాల్లో తెల్పాడు.**

ధన్యతల్ని చదువుతుంటే, ప్రతిదీ విడ్డూరంగా వినుపిస్తుంది. ప్రతిదీ బల్లల్ని తల్లక్రిందులు చేస్తున్నట్లుంటుంది. అసలు, క్రీస్తు చెప్పిన ప్రతిమాట స్వాభావిక లోక జ్ఞానానికి పెడద్రంగా, అతీతంగా ఉంటుంది. నిజమే! అపొ. 17:6(b)లో - థెస్సలొనికయలో యేసుబోధలను చెప్పుచుండిన కొందరు సహోదరులను, 'భూలోకమును తల్లక్రిందులు చేసిన (that turned the world upside down) వారు....' అని క్రీస్తును వెంబడించిన వారినే అంటే, వారి గురువైన క్రీస్తు యింకెంత తల్లక్రిందులు చేసి ఉంటా డనుకోవాలి. నా దృష్టిలో క్రీస్తు ఒక విప్లవం, తీవ్ర వాదం. అది కండ బలంతో గాని, దండబలం తోగాని, (ఈనాటి) తుపాకి గుండుబలంతో గాని కూడింది కాదు. శాంతి సమాధానాలు, దీనత్వం సాత్వికాలు, జాలి కరుణ లతో కూడింది. అంటే, ఆనాటికీ ఈనాటికీ క్రియా సాధనలలోనే మౌలిక మార్పు గల నిర్వచనాలిచ్చిన దేవ-మానవుడు క్రీస్తు. ఒక బుద్ధుడు, ఒక గాంధీ అప్పుడప్పుడు ఈ భూమిని తల క్రిందులు చేసే సూత్రాలను ప్రవేశపెట్టారు. అయితే, క్రీస్తు యిహపరాలకు కూడ వర్తించే తల్లక్రిందు తత్వాన్ని బోధించి సాధించి, తనకు తాను సిలువపై వధింపున కొప్పుకొనిన లోకరక్షకుడు, ప్రభువు. ఈయనకే మానవుడు సముడు కాడు.

### సాత్వీకం - స్వతంత్రించుకొనటం

అక్షరార్థంగా, సాత్వికం అంటే సత్త్వగుణం వల్లకలిగేది. సత్త్వమంటే 'సత్తా', 'దేహబలం' అనే అర్థాలతోపాటు సత్త్వం, రజస్సు, తమస్సు అనే గుణత్రయంలో ఒకటి. వీనిని గుణాలనేకాక శక్తులని కూడ మనవారు అంటారు. అలానే, 'స్వతంత్రించు' (ఇంగ్లీషు బైబిల్లో, inherit; గ్రీకు మూలంలో 'క్లెరోనోమియో') అంటే సొంతం చేసుకొను, ఒకవారసునిగా స్వంత ఆస్థి (స్వాస్థ్యం)గా సొంతం చేసుకొనటమని.

కాని, మనం వాడే భాషలో 'సాత్వీకం' అనేది ఎముకలేని మెత్తదనానికి మాటగా ఉంటుంది. సద్దుమణిగి ఉండి సర్దుకుపోయే చవటతనానికి, అస్వతంత్ర స్వభావానికి, మనస్తత్వానికి వాడుతాం. నేటి కాలమాన పరిస్థితుల్లో 'సాత్వికం' కనీసం ఒక ఆదర్శగుణం (virtue) కాకపోగా కేవలం చేతగాని తనానికి, బలహీనతకు సరిపెడతాం. కనుక, సాత్వీకం ఒక ధన్యత అని గాని, ఆ గుణం కలవారు భూలోకాన్ని కాదు గదా తమ స్వంత కుటుంబంలోగాని, సమాజంలోగాని అంగుళం స్థలం కాని, పదవిగాని, పెత్తనం గాని సొంతం చేసుకోలేరని మన స్వాభావిక అవగాహన. కనుక, యేసు ఈ పరలోక రాజ్యసూత్రాన్ని బోధించటంలో తప్పని సరిగా ఒక మర్మం, అంతర్థాం, అదే — ఒక క్రొత్తకోణం ఉండాలి. దాన్ని అర్థం చేసుకో యత్నిద్దాం.

**1**

గ్రీకుమూలంలో 'ప్రావుటేస్' (prautes) అనేమాటకు మెతకదనం, దీనత్వం, సాత్వికం అనే అర్థాలున్నాయి. దీన్ని గ్రహించడానికి మొదట విశ్వవిఖ్యాత గ్రీకు తత్త్వవేత్త అయిన ఎరిస్టోటిల్ (Aristotle) పద్ధతిని పరిశీలిద్దాం. ఏరిస్టోటిల్ ప్రతి ఆదర్శ గుణాన్ని (virtue) రెండు అత్యంత విరుద్ధాల (extremes) మధ్యస్థ (middle) గుణంగా నిర్వచించేవాడు. దానినే సువర్ణ మధ్యస్థసూత్రం (The principle of the golden mean) అంటారు. ఉదాహరణకు, ఒక చిట్టచివర దూబారాతనం ఉంది. దానికి వ్యతిరేకంగా మరో చిట్టచివర పీనాసితనం ఉంది. ఈ రెండింటి మధ్యస్థంగా ఉండేది 'వదాన్యత' (generosity) అనేది (బంగారు మధ్యస్థం) ఒక ఆదర్శగుణం అవుతుంది.

అలానే, ఒక చిట్టచివర రౌద్రం, క్రోధం, క్రౌర్యం మొదలైన అత్యంతమైన కోపాన్ని చూపించే గ్రీకుమాట 'ఆర్గ్యిలోటేస్'

**పునశ్చరణ (Recapitulation)**

❑ **ధన్యతలన్నింటికీ వర్తించే కొన్ని విషయాలను గత మాసం కొంత వివరంగా పొందుపరచటం జరిగింది. క్రొత్త చదువరులు, పాతవి గతించినవన్నట్లు క్రొత్తగా మొదలు పెట్టే చదువరులు కొన్ని విషయాలు గుర్తు చేసుకొంటేగాని వాని నేపథ్యం అర్థంకాదు.**

❑ **కొండమీది ప్రసంగం (మత్త. 5,6,7 అ.) యేసురాజు పరలోకరాజ్య ప్రణాళిక** (Manifesto of the The Kingdom of Heaven) **అయితే అందలి తొలి పలుకులయిన 'ధన్యతలు' ఆ చట్టాంగానికి అవతారిక** (Preamble) **అనవచ్చు. అంటే యేసురాజ్య మౌలిక సూత్ర సంక్షిప్త సంచయంగా పరిగణించాలి.**

❑ **ధన్యతల వాక్యనిర్మాణం ఇంగ్లీషులో** *are* **అనే క్రియతో భావార్థకాలు** (Statements) **కాగా, హెబ్రీ/అరామీలలో అవి క్రియాపదంలేని ఆశ్చర్యార్థకాలు** (Exclamations)**. తెలుగులో ఇంగ్లీషు వరుసే వచ్చింది. 'దుఃఖపడువారు ధన్యులు (అయియున్నారు)' అనే వాక్యం 'దుఃఖపడటం ఎంత ధన్యత' అవుతుంది.**

★ **ధన్యత అనే మాటకు గ్రీకుపదం 'మాకరియోస్'** (Makarios). **దీని అర్థం ఆ మాటను పేరుగాగల కుప్ర** (Cypres)**. ద్వీపాన్ని బట్టి గ్రహించవచ్చు. ఈ ద్వీపం ఒక ఆనందమయ ద్వీపం. సుందర సిరిసంపదానిలయం. సహజ ఖనిజ సంపత్తి, సస్యశ్యామలం అయిన లోటులేని చోటు. అలాంటి పరిపూర్ణ సంతోషదాయినినే ధన్యతగా గ్రహించాలి. ఇది పరలోక నివాసానికి ఇహలోక సాదృశ్యం.**

**వ్యాసరచనోద్దేశం :**

**పాత నిబంధనలో అబ్రాహాము మొదలు దేవునిని వెంబడించిన వారికి వాగ్దానం చేయబడ్డ దీవెనలు కోకొల్లలు (ఆది. 10:1-3, మలా. 3:10-12). అందుకు ప్రతిగా మన మా దేవుని జనంగా ఉండాలని పదిఆజ్ఞల్లో మన జీవితశైలిని పొందుపరచాడు. వానినే యేసు 'వద్దు', 'కూడదు' అనే మాటల్లో కాకుండా సానుకూల** (Positive) **పదాల్లో ధన్యతలుగా అభివర్ణించాడు. వినగానే యివెలా ధన్యతలురా బాబూ అన్నవి అనన్య బహుమాన సాధకాలుగా కొంత నిగూఢంగా ప్రకటించాడు. దీనిని ఆయన ఉద్దేశించిన క్రొత్త కోణాల్లో పరిశీలించడమే ఈ వ్యాసాల ఉద్దేశం.**

(orgulotes) అనేది ఉంది. ఈ మాటకు కారణంలేని కోపం అని అర్థం. రెండోచిట్టచివర అసలు కోపమనేదే లేని సాధుత్వం 'ఆవోర్గేషియ' (aorgesia) ఉంది. అంటే, నోటిలో వ్రేలుపెట్టినా కొరకనంత పసిమృదుత్వం, కోమలత్వం, సంపూర్ణ కోపరాహిత్యం అన్నమాట. ఈ రెండు పరస్పర విరుద్ధాల మధ్యస్థంగా ఉండేది 'ప్రావొటేస్' (praotes) అనే మాటకు తర్జుమా అయిన సాత్వికం. ఇది ఒక ఆదర్శగుణం (virtue). దీనిని బట్టి సాత్వికునికి కోపమనేది ఉండనే ఉండదనికాదు. అయితే, ఈ ఆగ్రహం సరియైన సమయ సంధర్భాల్లో, సకారణంగా, సరియైన కొలమానంలో ఉండేదన్న మాట.

మన స్వంత అనుభవంలో, గాంధీజీ నాన్-వయొలెన్స్ (non-violence) సిద్ధాంతం కనిపెట్టారు. దీనికి తెలుగులో వాడినమాట, బహుశః, ఆ సిద్ధాంతానికి సమీపార్థమిస్తుంది. నాన్-వయొలెన్స్ అంటే 'అహింస'. తెలుగులో అది 'సత్యాగ్రహం'. ఆగ్రహమే కాని సత్యమైన ఆగ్రహం అని.

యేసు 'ఆగ్రహం' ఏదో ఒక మేరకు చూపిన ఘట్టాలు బట్టబయలుగా కన్పించేవి ఉన్నాయి : తన తండ్రి గృహాన్ని దొంగల గుహగా చేసిన వారిని కొరడాలతో కొట్టి తరిమిన రెండు ప్రక్షాళనా ఉదంతాలు (యోహా. **2:13-17**, మరియు మత్త. **21:12-16 ;** మార్కు **11:15-19 ;**లూకా **19:45-48) ;**అదే విధంగా, యోహా. **18:23**లో తనను అరచేతితో కొట్టిన బంట్రౌతుతో, 'మంచిమాట ఆడిన యెడలనన్నేల కొట్టు చున్నావ'ని సత్యాగ్రహం చూపినాడు!

కనుక, సరియైన సందర్భంలో తప్పక కోప్పడుతూ, సరికాని సందర్భల్లో ఎప్పుడూ కోప్పడనివాడు ధన్యుడు. మరి సరియైన సందర్భం ఏది! మన స్వంతానికి వాటిల్లే ఎంత అపకారంలోనైనా కోప్పడటం సరికాదు ; అయితే, ఇతరుల విషయంలో, దేవుని విషయంలో, సత్యం విషయంలో అసహనం (కోపం) చూపటం అన్ని సందర్భాల్లో సరియైనదే అవుతూంది. స్వార్థంతో కూడిన కోపం పాపమౌతుంది, పరోపకార్థమైన అసహనం ప్రపంచాన్ని నడిపించే నైతిక చలనశక్తి కాగల్గుతుంది.

## 2

'ప్రావూటేస్' అనే మాటకు సంబంధించి 'ప్రావూస్' అనే మరొకమాట సాత్వీకాన్ని సూచిస్తుంది. ఇది మచ్చిక చేయబడ్డ జంతుజాలానికుండే స్వభావాన్ని సూచించేమాట. అంటే, ఆ జంతువు చేష్టలు దాని కళ్లెం లేక పగ్గాలు పట్టుకొన్న వాని నియంత్రణ (control) లో ఉంటాయి. వాస్తవానికి ప్రతి సహజాతం (instinct), ప్రేరణ (impulse), అభిలాష (passion) లోల సంపూర్ణ స్వయం స్వాధీనంలో గల మానవుడు ధన్యుడనవచ్చు. భగవద్గీత **2**వ సర్గ, **62,61**శ్లోకాల్లో ఇలా ఉంది:

క్రోధాత్భవతి సంమ్మోహః, సమ్మోహత్ స్మృతివిభ్రమః
స్మృతిభ్రంశత్ బుద్ధినాశః, బుద్ధి నాశతే ప్రాణాశ్యత్।

అంటే, క్రోధం చిత్తభ్రమ కల్గిస్తుంది, చిత్తభ్రమ మనోభ్రాంతి కల్గిస్తుంది, మనోభ్రాంతి బుద్ధిని నాశనం చేస్తుంది, బుద్ధి నాశనం ప్రాణాలు తీస్తుంది అని. అందుకే –

తాని సర్వాణి సమ్యమ్య యుక్తః అసీత మత్పరః
వశేహియాశ్యేంద్రియాణి తస్యప్రజ్ఞా ప్రతిష్టితా।

అంటే, యోగియైనవాడు ఇంద్రియాలన్నింటిని నియంత్రించు కొన్నవాడై, భగవంతుడే అత్యున్నతమైన గురిగా గలవాడగును. ఎవడు కామక్రోధ లోభ మోహ మదమాత్యర్యాలను స్వాధీనం చేసుకొంటారో అట్టివాని జ్ఞానం స్థిరమైయుంటుందని.

అయితే, బైబిలు దీనితో ఏకీభవించదు. ఏ నరజన్ముడు కూడ తనంతట తాను తన యింద్రియాలను సంపూర్ణంగా స్వాధీనం చేసుకొనలేడు. కనుక, మనిషి దైవస్వాధీనుడైనప్పుడే అతనికి ధన్యత కల్గుతుంది. దేవుని నియంత్రణలో స్వామి చిత్తాన్ని నెఱవేర్చుటలోనే మన సంపూర్ణ స్వాతంత్ర్య స్వాస్థ్యాన్ని కనుగొంటాం.

## 3

గ్రీకులో హుప్సెలోకార్డియ (hupselokardia) అంటే విశాలహృదయం అనే అర్థమిచ్చే మాటకు, సాత్వీకమనే అర్థమిచ్చే 'ప్రావూటేస్' అనే మాటకు నాణ్యతలో కొంత భేదం ఉంది. సాత్వీకంలో నిజమైన దీనత్వం, గర్వం, అహంకారాలను పారద్రోలే దీనత్వం అమరి ఉంది.


దీనమనస్సులేనిదే ఒక మనిషి నేర్చుకోలేడు. నేర్చుకొన టానికి మొట్టమొదటి మెట్టు మన అజ్ఞానా (ignorance) న్ని గుర్తించాలి. అందుకే, 'యెహోవాయందు భయభక్తులు గలిగి యుండుటయే జ్ఞానమునకు మూలము' (సామె. **9:10**) అని బైబిలు చెప్తోంది. స్థితప్రజ్ఞుడైన విద్యార్థికెవ్వరూ ఏది నేర్పించలేరు. మన స్వంత నిస్సహాయతను గ్రహించటం, దేవుని సహాయా వసరతను గుర్తెరగటంలోనే మొదలౌతుంది. ఎంతైనా మనిషి సృష్టింపబడిన వాడు ; దేవుడు సృష్టికర్త. సృష్టికర్త సహాయం లేనిదే సృష్టమైన మానవుడు సంపూర్ణత (perfection) పొందలేడు. కనుక, తన స్వంత అజ్ఞానాన్ని, నిస్సహాయతను తెలుసుకొని దేవుని నియంత్రణలోనికి ప్రవేశించగల మనిషే ధన్యుడు.

సంఖ్యా. **12:3**లో 'మోషే భూమి మీదనున్న వారందరిలో మిక్కిలి సాత్వీకుడు' అని ఉంది. ఒకవేళ మాటకారిని కాదని దేవునితో నీళ్ళు నమిలి ఉండొచ్చు. అంతమాత్రాన అతడు బలహీనుడుకాదు. ఐగుప్తు సకల విద్యలు (యుద్ధవిద్యలతో సహా) నేర్చినవాడు. తన స్వహస్తాలతో బలమైన ఐగుప్తీయుని చంపగలిగినంత బలశాలి. వ్రేలు జుబికే అమాయకుడు కాదు ; వెన్నెముక లేని పిరికివాడు కాదు, అతని కోపం అగ్నిజ్వాలలా అశనిపాతంలా ఝుళిపింపగల్గిందే. అయితే, సామెతలు రచించినవాడు **16:32**లో యిలా ఉంది_

పరాక్రమశాలికంటే దీర్ఘశాంతముగలవాడు శ్రేష్టుడు
పట్టణమును పట్టుకొనువానికంటె తన మనస్సును
స్వాధీనపచుకొనువాడు శ్రేష్టుడు.

అలాంటి నియంత్రణలేని కారణంగా అలెగ్జాండర్ వంటి మహాపరాక్రమశాలి ఒకసారి తప్పతాగిన మైకంలో అదుపు చేసుకోలేని కోపంలో తన కత్యంత ప్రియుడైన స్నేహితుని మీదకు బళ్ళెం విసిరి నిలువునా ప్రాణాలు తీశాడు.

కనుక, సాత్వికుడంటే బలం, పరాక్రం కలిగియున్నా లేకున్నా సరియైన సమయ సందర్భాలన్నింటిలో కోపం చూపిస్తూ, ప్రతి విషయంలోనూ నియంత్రణ కలిగి తన సర్వస్వాన్ని దేవుని నియంత్రణకు లోనుచేస్తూ, తన అజ్ఞానాన్ని నిస్సహాయతను గ్రహించి దేవునిపై సంపూర్ణంగా ఆధారపడగల్గిన సాత్వీకుడు ధన్యుడు. అతడు భూమిని స్వాస్థ్యంగా పొందగలడు.



**వచ్చే మాసం: నీతికోసం తృష్ణ - ధన్యతైన తృప్తి**

## చందాదారుల వివరాలు

| | | |
|---|---|---|
| శ్రీమతి కె. సుభద్ర, విజయవాడ | రూ. | 2,000 |
| శ్రీ కెల్లి ఐజక్ సుకుమార్, ఒంగోలు, ప్రకాశం జిల్లా | రూ. | 3,000 |
| శ్రీమతి పి. అనిత, ఇచ్ఛాపురం, శ్రీకాకుళం జిల్లా | రూ. | 1,200 |
| కుమారి జయదేవి, గుంటూరు | రూ. | 1,000 |
| శ్రీమతి ఆర్. జయమ్మలాబాను, గుంతకల్ | రూ. | 1,000 |
| శ్రీమతి సి.హెచ్.సుభాషిణి, గుడివాడ, కృష్ణాజిల్లా | రూ. | 1000 |
| శ్రీ కె. ఐజక్ ఒంగోలు, ప్రకాశం జిల్లా | రూ. | 1000 |
| పేరు తెలీదు (21-2-18 తేది) బ్యాంక్ అకౌంట్ | రూ. | 1000 |
| శ్రీమతి రాజ్యలక్ష్మి, భోపాల్ | రూ. | 1000 |
| శ్రీమతి రత్నకుమారి, కరీంనగర్ | రూ. | 500 |
| శ్రీ పరుసు వెంకటరావు, బెంగుళూరు | రూ. | 500 |
| శ్రీ పి. యేసుబాబు లోకేష్, ఎర్రంపల్లి, ప.గో.జిల్లా | రూ. | 500 |
| శ్రీ పి. దేవదానం, నగరంపాలెం, గుంటూరు | రూ. | 500 |
| కుమారి లీనా, బెంగుళూరు | రూ. | 500 |
| శ్రీ వి. యోహాను, వనపర్తి, మహబూబ్‌నగర్‌జిల్లా | రూ. | 500 |
| శ్రీమతి కె.లూధియ, గోగులమూడి, గుంటూరుజిల్లా | రూ. | 500 |
| శ్రీ యం. నిర్మల్‌కుమార్, అనంతపురం | రూ. | 500 |
| శ్రీ ఎ. శ్రీనివాసరెడ్డి, హైదరాబాద్ | రూ. | 500 |
| కుమారి యం. విక్టోరియారాణి, యర్రగొండపాలెం | రూ. | 500 |
| శ్రీ ఏ. పరిశుద్ధ రాజు, నరసాపురం | రూ. | 500 |
| పాస్టర్.టి.రమేష్ అబ్రాహాము, పెన్నాడ, ప.గోజిల్లా | రూ. | 500 |
| శ్రీ పి. ఇమ్మానియేలు, విజయవాడ | రూ. | 500 |
| శ్రీమతి గ్రేస్ మంజుల, బెంగళూర్ | రూ. | 500 |
| శ్రీమతి యు.మేరీసలోమి, సిరివెల్ల, కర్నూలు | రూ. | 500 |
| శ్రీ యం. శ్యాంబాబు, కైకలూరు, కృష్ణా జిల్లా | రూ. | 500 |
| పేరు తెలీదు (తేది19-03-19) బ్యాంక్ అకౌంట్ | రూ. | 500 |
| పేరు తెలీదు (తేది12-10-17) బ్యాంక్ అకౌంట్ | రూ. | 400 |
| పేరు తెలీదు (తేది31-03-19) బ్యాంక్ అకౌంట్ | రూ. | 400 |
| పాస్టర్ పి. సత్యానందం, మౌలాలి, హైదరాబాద్ | రూ. | 300 |
| పాస్టర్ జి. నల్లయ్య, కందుకూరు, ప్రకాశంజిల్లా | రూ. | 300 |
| శ్రీ కె. సురేష్, ఉప్పరపల్లె, కడప జిల్లా | రూ. | 300 |
| శ్రీ టి. నాగరాజు, చీమకుర్తి, ప్రకాశంజిల్లా | రూ. | 300 |
| శ్రీ ఐ. అనిల్‌కుమార్, కాకినాడ, తూ.గో.జిల్లా | రూ. | 300 |
| శ్రీమతి యం. పుల్లమ్మ, కడప | రూ. | 300 |
| శ్రీ బాలాజీరావు సింధియా, వైజాగ్ | రూ. | 300 |
| కుమారి షెఫేలా, దొనకొండ, ప్రకాశం జిల్లా | రూ. | 300 |
| శ్రీ కె. ఉజ్జీవరాజు, వనపర్తి, మహబూబ్‌నగర్‌జిల్లా | రూ. | 250 |
| శ్రీమతి వి.శారాభాయి, భీమవరం | రూ. | 250 |
| శ్రీ ఆర్. ఇన్నయ్య, గుంతకల్లు | రూ. | 200 |

| | | |
|---|---|---|
| శ్రీ టి. చిన్నా, మల్కీపురం, తూ.గో.జిల్లా | రూ. | 200 |
| శ్రీమతి బి. ప్రేమలత, కడప | రూ. | 200 |
| శ్రీమతి కె. వాణికుమారి, చీరాల, ప్రకాశంజిల్లా | రూ. | 200 |
| శ్రీ డి. సుమన్, రుద్రాంగి, కరీంనగర్‌జిల్లా | రూ. | 200 |
| పాస్టర్ పి. కొర్నేలి, మామిళ్ళపల్లి, ప్రకాశంజిల్లా | రూ. | 200 |
| శ్రీమతి జి. లీలారాణి, ఒంగోలు, ప్రకాశంజిల్లా | రూ. | 200 |
| శ్రీ బి. నాగభూషణం, వెంకటగిరి, నెల్లూరుజిల్లా | రూ. | 200 |
| శ్రీ పి. దేవదానం, పెదదోర్నాల, ప్రకాశంజిల్లా | రూ. | 200 |
| కుమారి కె. లక్ష్మిప్రియ, ఒంగోలు | రూ. | 200 |
| శ్రీ కె. దుర్గాప్రసాద్, రాజమండ్రి | రూ. | 200 |
| శ్రీ పి. గిద్యోను, నేరేడ్‌మెట్, హైదరాబాద్ | రూ. | 200 |
| శ్రీ వై. జోసఫ్, భీమవరం, ప.గో.జిల్లా | రూ. | 200 |
| శ్రీమతి టి.నిర్మలశాంసన్, వెలిగండ్ల, ప్రకాశంజిల్లా | రూ. | 200 |
| శ్రీమతి కె. ప్రేమారూత్, గుంటూరు | రూ. | 200 |
| శ్రీ కె. జెకర్యా, నర్సీపట్నం, విశాఖపట్నజిల్లా | రూ. | 200 |
| శ్రీమతి యం. అరుణకుమారి, విశాఖపట్నం | రూ. | 200 |
| శ్రీ కె. యెషయా, ఆర్.జి.పురం, ప్రకాశంజిల్లా | రూ. | 200 |
| శ్రీమతి టి. సుమలత, ఆర్.జి.పురం, ప్రకాశంజిల్లా | రూ. | 200 |
| శ్రీమతి ఎన్. సరోజిని, నెల్లూరు | రూ. | 200 |
| శ్రీమతి జి. రోజమ్మ, చీరాల, ప్రకాశం జిల్లా | రూ. | 200 |
| శ్రీమతి సి.హెచ్. పుష్పారాణి, కాకినాడ | రూ. | 200 |
| శ్రీ కె. లాజరస్, కొయ్యలగూడెం, ప.గో.జిల్లా | రూ. | 200 |
| శ్రీ యం.శ్రీకర్‌కుమార్, జజ్జూరు, కృష్ణాజిల్లా | రూ. | 200 |
| శ్రీ ఆర్. శ్రీనివాస్, రావులపాలె, తూ.గో.జిల్లా | రూ. | 200 |
| శ్రీ పి. దేవదానం, నగరంపాలెం, గుంటూరు | రూ. | 200 |
| శ్రీ యం. ఐజక్, దాసన్నపేట, విజయనగరం | రూ. | 200 |
| శ్రీమతి కె. హేమాబాబ్జి, భీమవరం | రూ. | 200 |
| శ్రీమతి జె.డి. సుహాసిని ,రాజమండ్రి,తూ.గో జిల్లా | రూ. | 200 |
| శ్రీ సి.హెచ్.రామక్రిష్ణ, ఏలూరు, ప.గో జిల్లా | రూ. | 200 |
| శ్రీ కె.రవికుమార్, హైదరాబాదు | రూ. | 200 |
| శ్రీ కె.వి.వి.రమణ, గండేపల్లి, తూ.గో జిల్లా | రూ. | 200 |
| శ్రీ యం. అబ్రాహాము, తాడేపల్లి, గుంటూరు | రూ. | 200 |
| పేరు తెలీదు (తేది.7-4-18), బ్యాంకు అకౌంట్ | రూ. | 200 |
| పేరు తెలీదు (తేది.15-4-18), బ్యాంకు అకౌంట్ | రూ. | 200 |
| శ్రీ టి. మరియబాబు, గొట్టిపాడు, ప్రకాశంజిల్లా | రూ. | 200 |
| శ్రీమతి బి. కళ్యాణి, బెంగుళూరు | రూ. | 200 |
| పాస్టర్ బి. నెహెమ్యా, చిన్నగంజాం, ప్రకాశంజిల్లా | రూ. | 200 |
| యు. మేరి సలోమి, సిరివెళ్ళ, కర్నూలు జిల్లా | రూ. | 200 |
| శ్రీ పి. జగదీష్, మధిర, ఖమ్మం జిల్లా | రూ. | 200 |
| శ్రీ యల్. నాగరాజు, నంధ్యాల, కర్నూలు జిల్లా | రూ. | 200 |
| శ్రీ యస్. గోపి, పార్వతిపురం,విజయనగరం జిల్లా | రూ. | 200 |

| | | |
|---|---|---|
| శ్రీ యస్. విద్యాసాగర్, ఆత్మకూరు,కర్నూలు జిల్లా | రూ. | 200 |
| శ్రీమతి కె. లలిత భాగ్యం, కనిగిరి, ప్రకాశం జిల్లా | రూ. | 200 |
| పేరు తెలీదు (7-2-19 తేది) బ్యాంక్ అకౌంట్ | రూ. | 200 |
| శ్రీ ఐ. రాజ్‌కుమార్, గుంటూరు | రూ. | 200 |
| శ్రీమతి.టి. సూర్యకుమారి, మహబూబ్ నగర్ | రూ. | 200 |
| శ్రీ టి. నాగార్జున, కరీంనగర్ | రూ. | 200 |
| శ్రీ కె. బెంజిమెన్, విజయవాడ, కృష్ణా జిల్లా | రూ. | 200 |
| శ్రీ కొట్టె కమల్, శ్రీరాంపురం, ఆదిలాబాద్ | రూ. | 150 |
| పాస్టర్ జె. జయరాములు, కాకినాడ | రూ. | 150 |
| పాస్టర్ ప్రకాశం, నారాయణపురం, వరంగల్‌జిల్లా | రూ. | 150 |
| శ్రీ కె.జె. జ్యోతిరాజ్, మార్కాపురం | రూ. | 150 |
| శ్రీ పి. ఆనంద్‌సాగర్, కాకినాడ | రూ. | 150 |
| పాస్టర్ వి.ఎ.యన్.ప్రసాద్, జద్చర్ల | రూ. | 150 |
| పాస్టర్ టి. విజయపాల్, నరసరావుపేట | రూ. | 150 |
| శ్రీమతి బి. ఎస్తేర్‌రాణి, గోగులమూడి, గుంటూరు జిల్లా | రూ. | 150 |
| పాస్టర్ టి. ఆదాము, శంకవరప్పాడు, ప్రకాశంజిల్లా | రూ. | 150 |
| పాస్టర్ ఎ మత్తయ్య, వినుకొండ, గుంటూరు జిల్లా | రూ. | 150 |
| శ్రీ పి. చిన్నారావు, విజయవాడ, కృష్ణాజిల్లా | రూ. | 150 |

### సెప్టెంబర్ నెలలో చందా కట్టిన వారు

| | | |
|---|---|---|
| శ్రీమతి యు.మేరీసలోమి, సిరివెల్ల, కర్నూలు | రూ. | 500 |
| శ్రీ కె. బెంజిమెన్, విజయవాడ, కృష్ణా జిల్లా | రూ. | 200 |

**మనియార్డరు ద్వారా, నెట్ బ్యాంకింగ్ ద్వారా డబ్బు ట్రాన్స్‌ఫర్ చేసిన వారు తప్పని సరిగా మాకు ఫోన్ చేసి తెలియజేయాలి. లేనిచో వారి పేరు చందాదారుల లిస్టులో ఉండదు. చందాకట్టిన వారిలో ఎవరి పేరైనా లేనిచో దయచేసి 9440217726 నంబరుకి ఫోన్ చేయమని కోరుచున్నాము**


### బైబిల్ క్విజ్ - 50 ప్రశ్నలకు జవాబులు వ్రాసిన వారు :

1) **శ్రీ. దేవరాజు,** మార్కాపురం, ప్రకాశం
2) **శ్రీ కె. బెంజిమెన్,** విజయవాడ
3) **పాస్టర్.టి.సంపూర్ణరావు,** నిడదవోలు, ప.గో జిల్లా
4) **శ్రీమతి కె.సుమన్ దేవిడ్ రాజ్,** క్లొపేట, ఒంగోలు
5) **శ్రీమతి.యస్‌డి. మాలిని,** ఒంగోలు, ప్రకాశం జిల్లా
6) **శ్రీమతి కె. లలితాభాగ్యం,** కనిగిరి, ప్రకాశం జిల్లా
7) **శ్రీమతి జె.డి.సుహాసిని,** రాజమండ్రి
8) **శ్రీమతి యల్. చంద్రలీల,** కడప
9) **శ్రీ సి.హెచ్. దేవదానం,** చెన్నై
10) **శ్రీ జె. జయరాములు,** కాకినాడ
11) **శ్రీమతి కె.సుభద్ర,** విజయవాడ, కృష్ణాజిల్లా

## ఈ నెల ప్రశ్న -అక్టోబర్-2019

**ఎవరు నిరాటంకముగా దేవుని మీద తిరుగుబాటు చేయుదురు?**

(హోషేయ) (రెఫరెన్సు తప్పని సరిగా ఉండాలి)




మీ జవాబు ఈ నెల 20వ తేదీ లోపు మీ పేరు, పత్రిక సీరియల్ నంబరుతో 9440217726 నంబరుకి **SMS** ద్వారా పంపించాలి. సరైన సమాధానం పంపిన వారిలో 'లక్కిడిప్' ద్వారా ఒకరిని ఎంపిక చేసి వారికి రూ.125/-లు విలువ చేసే **'ఆంధ్రక్రైస్తవ ఉజ్జీవ కీర్తనలు'** అనే 1000 పాటలు ఉన్న పుస్తకము బహుమతిగా ఇవ్వబడుతుంది. అయితే ఈ అవకాశం **'చందాదారులకు మాత్రమే'**. అనగా చందా చెల్లించిన వారు మాత్రమే ఈ ప్రశ్నకు జవాబు పంపించాలి. 20వ తేది లోపు చందా చెల్లించే వారు కూడా పాల్గొనవచ్చును.

**సెప్టెంబర్ నెల ప్రశ్నకు జవాబు పంపించిన వారు**

జవాబు : 1335 (దానియేలు 12:13)

1) శ్రీమతి.ఆర్. జయమ్మలాబాను, గుంతకల్లు
2) శ్రీమతి.యస్‌డి. మాలిని, ఒంగోలు ప్రకాశం జిల్లా
3) శ్రీమతి వై.కెజియా సత్యసారధి, హైదరాబాద్
4) కె. లలితాభాగ్యం, కనిగిరి, ప్రకాశం జిల్లా
5) శ్రీమతి జె.డి.సుహాసిని, రాజమండ్రి
6) శ్రీమతి కె.సుభద్ర, విజయవాడ, కృష్ణాజిల్లా

## బైబిల్ క్విజ్ - 50 జవాబులు

**1.** 3 (యోనా 1:17) **2.**యెహోవా(2:9) **3.**40 (3:4) **4.** సొర (4:6) **5.**బేతెజెలు (మీకా 1:11) **6.** 2:7 **7.**ప్రవక్తలు (3:11) **8.** 4:12 **9.** 5:9 **10.**పాపములనుబట్టి (6:13) **11.**7:19 **12.**సమాధి (నహూము 1:14) **13.** నీటికొలనువలె (2:8) **14.**ముట్టడివేయు (3:14) **15.**హబక్కూకు 1:13 **16.** తన పరిశుద్ధాలయములో (2:20) **17.** 3:19 **18.** పరాక్రమ శాలురు (జెఫన్యా 1:14) **19.** మోయాబు (2:9) **20.** 3:17



# అక్షరయజ్ఞం

## బైబిల్ క్విజ్ - 51

(హగ్గయి, జెకర్యా, మలాకీ)



శ్రీమతి కె. ప్రసన్న పరాక్రమ్

1. "నేను మీకు తోడుగా ఉన్నాను" రిఫెరెన్స్ ఏమిటి? (హగ్గయి 1అ)
2. "నేను నిన్ను ఏర్పరచుకొనియున్నాను" అని ఎవరి గురించి చెప్పబడింది? (2అ)
3. పదకొండవ నెల పేరేమిటి? (జెకర్యా 1అ)
4. "ఆయన సన్నిధిని మౌనులైయుండుడి" రిఫెరెన్స్ ఏమిటి? (2అ)
5. యెహోషువ ఎదుట ఉంచిన రాతికి ఎన్ని నేత్రములున్నవి? (3అ)
6. గొప్ప పర్వతమా---- ను అడ్డగించుటకు నీవే మాత్రపు దానవు? పూరించుము. (4అ)
7. ఎగిరిపోవు పుస్తకము నిడివి ఎంత? (5అ)
8. యోషీయా తండ్రి పేరేమిటి? (6అ)
9. ఒకరయందొకరు ---- కనుపరచుకొనుడి. పూరించుము (7అ)
10. ప్రతి వాడు ఎవరితో సత్యమే పలుకవలెను? (8అ)
11. సంకరజనము ఎక్కడ కాపురముండును? (9అ)
12. ఎవరు రాజదండమును పోగొట్టుకుందురు?(10అ)
13. మందను విడనాడు -----కాపరికి శ్రమ. పూరించుము. (11అ)
14. యెహోవా ఎవరిని మొదట రక్షించును? (12అ)
15. "బంగారమును శోధించునట్లు వారిని శోధింతును" రిఫెరెన్స్ ఏమిటి? (13అ)
16. ఏ యూదా రాజు దినములలో భూకంపము కలిగెను? (14అ)
17. " నేను ఘనమైన మహారాజునైయున్నాను" రిఫెరెన్స్ ఏమిటి (మలాకీ 1అ)
18. ఎవరు సైన్యములకు అధిపతియగు యెహోవా దూతలు? (2అ)
19. ఎవరు ఒకరితో ఒకరు మాట్లాడుకొనుచుండగా యెహోవా చెవియొగ్గి ఆలకించెను? (3అ)
20. ఏ కొండ మీద మోషేకు ధర్మశాస్త్రము ఆజ్ఞాపింపబడెను? (4అ)

### గమనిక

మీ జవాబులను **SMS/Whatsapp**ద్వారా కూడా పంపవచ్చును. **SMS/Whatsapp** ద్వారా పంపేవారు మీ పేరు, అడ్రస్ లేబుల్ మీద ఉన్న సీరియల్ నంబరుతో **"బైబిల్ క్విజ్-51"** అని టైపు చేసి, ప్రశ్న నంబరు, జవాబు, బైబిల్ రెఫెరెన్సుతో జవాబులన్నీ ఒకే మేసేజ్‌లో 9440217726 నంబరుకు పంపాలి. పోస్టుకార్డు లేదా ఎన్వలప్ కవరు ద్వారా జవాబులు (తెల్లపేపరు మీద, అడ్రస్ లేబుల్ మీద ఉన్న సీరియల్ నంబరు, మీ ఫోన్ నంబరు వ్రాసి) పంపదలచిన వారు ఈ నెల 20వ తేదిలోపు **పరిశుద్ధత-బైబిల్ క్విజ్, పోస్ట్‌బాక్స్ నెం.28, ఒంగోలు-523001** అడ్రసుకు పంపగలరు.

### గమనిక

ఈ ప్రశ్నలన్నిటికి సమాధానాలు బైబిలు నుండి గ్రహించవచ్చును. మీరు ఈ బైబిల్ క్విజ్‌లో పాల్గొనటం ద్వారా బైబిలు జ్ఞానమును సంపాదించాలన్నదే మా ఉద్దేశ్యం.